విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana సంపుటి: 1, సంచిక: 224 | volume: 1, Issue: 224 | శుక్రవారం 13 మార్చి 2026 పేజీలు : 8 వెల : 3.00


## హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియో ప్రారంభం




**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ఈ స్టూడియోను ప్రారంభించిన ముఖ్యమంత్రి, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ రంగాల్లో హైదరాబాద్ విప్లవాత్మక మార్పులకు వేదిక కానుందని తెలిపారు. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌ను కేంద్రంగా ఎంచుకోవడం రాష్ట్రానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ నెట్‌ఫ్లిక్స్ మరింత విస్తరణకు తెలంగాణ ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీలో నెట్‌ఫ్లిక్స్ విస్తరణ కోసం అవసరమైన స్థలాన్ని కేటాయించడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. అవసరమైతే నెట్‌ఫ్లిక్స్ తన కార్పొరేట్ కార్యాలయాన్ని కూడా హైదరాబాద్‌కు మార్చాలని ఆయన కోరారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రపంచంలోని ఫార్చ్యూన్ 500 కంపెనీలు హైదరాబాద్ నుంచి కార్యకలాపాలు నిర్వహించాలన్నది తమ లక్ష్యమని చెప్పారు. 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. నెట్‌ఫ్లిక్స్ సంస్థ డీవీడీలను అద్దెకు ఇచ్చే స్థాయి నుంచి ప్రపంచ ఓటీటీ రంగంలో అగ్రగామిగా ఎదిగిందని ముఖ్యమంత్రి తెలిపారు. ఫుడ్, ట్రావెల్, వారసత్వం, సంస్కృతి వంటి అంశాల ద్వారా ప్రపంచ ప్రజలను కలుపుతూ నెట్‌ఫ్లిక్స్ వినోదాన్ని అందిస్తోందన్నారు. తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేయడంలో నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఐలైన్ స్టూడియో సీఈఓ జెఫ్ షపిరో, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ జాజు, సినీ నటుడు మరియు నిర్మాత రానా దగ్గుబాటి, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు తదితరులు పాల్గొన్నారు. నెట్‌ఫ్లిక్స్ ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో హాజరయ్యారు.

## కోకాపేటలో 'అల్లు సినిమాస్' మల్టీప్లెక్స్ ప్రారంభం




**హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోకాపేటలో అల్లు కుటుంబానికి చెందిన ఆధునిక మల్టీప్లెక్స్ "అల్లు సినిమాస్"ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దివంగత నటుడు అల్లు రామలింగయ్య విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం అల్లు అరవింద్, నటుడు అల్లు అర్జున్ తదితరులతో కలిసి మల్టీప్లెక్స్‌ను పరిశీలించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధించిన కొన్ని విజువల్స్‌ను మల్టీప్లెక్స్‌లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మధ్యలో కూర్చుండగా ఒకవైపు అల్లు అర్జున్, మరోవైపు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కూర్చున్నారు. భట్టివిక్రమార్క పక్కన అల్లు అరవింద్ కూర్చొని ఈ విజువల్స్‌ను వీక్షించారు. విజువల్స్ ప్రదర్శన సమయంలో అల్లు అరవింద్ ఏదో చెప్పగా ముఖ్యమంత్రి సరదాగా నవ్విన దృశ్యాలు ఆకట్టుకున్నాయి. ఆసియాలోనే అతిపెద్ద డాల్బీ స్క్రీన్‌తో ఈ మల్టీప్లెక్స్‌ను నిర్మించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో మొత్తం నాలుగు స్క్రీన్‌లు ఉండగా మొదటి స్క్రీన్‌లో డాల్బీ విజన్ సాంకేతికతను ఏర్పాటు చేశారు. ఈ నెల 19న ఉగాది సందర్భంగా మల్టీప్లెక్స్‌లో సినిమాల ప్రదర్శన ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు. రేపటి నుంచి బుక్ మై షో ద్వారా ఆన్‌లైన్ టికెట్ బుకింగ్‌లు అందుబాటులోకి రానున్నాయి. ప్రారంభంగా "ధురంధర్ 2", "ఉస్తాద్ భగత్ సింగ్" చిత్రాలు ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## రాష్ట్రపతి భవన్‌లో రాఘవ్ చద్దా భేటీ



**న్యూఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు రాఘవ్ చద్దా రాష్ట్రపతి ద్రౌపది ముర్మును రాష్ట్రపతి భవన్‌లో కలిశారు. రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన అల్పాహార సమావేశానికి ఆహ్వానం అందుకోవడం తనకు గౌరవంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రపతితో కలిసి అల్పాహారం చేయడానికి అవకాశం లభించడం ఆనందంగా అనిపించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో జరిగిన సంభాషణ చాలా స్నేహపూర్వకంగా సాగిందని రాఘవ్ చద్దా చెప్పారు. ఆమె సౌమ్యత, వినయం, సరళత దేశవ్యాప్తంగా కోట్లాది మందికి ప్రేరణగా నిలుస్తున్నాయని అన్నారు. దేశానికి సేవ చేస్తూ ఆమె సాగించిన ప్రయాణం ఎంతో మందికి ఆదర్శంగా ఉంటుందని పేర్కొన్నారు. సమావేశం సందర్భంగా రాష్ట్రపతి తనతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడినట్లు రాఘవ్ చద్దా తెలిపారు. ఆ సంభాషణలో ఆమె చెప్పిన కొన్ని మాటలు తనకు ఎంతో ప్రత్యేకంగా అనిపించాయని చెప్పారు. ఆ మాటలను చాలా కాలం పాటు గుర్తుంచుకుంటానని పేర్కొన్నారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ సమావేశం తనకు మరపురాని అనుభూతిగా నిలిచిందని రాఘవ్ చద్దా తెలిపారు. సహచరులతో కలిసి ఆలోచనాత్మక చర్చలు జరపడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఆయన వెల్లడించారు.

## పసిఫిక్ మహాసముద్రంలో అమెరికా యుద్ధాభ్యాసాలు




- **యుఎస్ఎస్ నిమిట్జ్‌పై లైవ్ ఫైర్ వ్యాయామం...**
- **ఫాలాంక్స్ క్లోజ్-ఇన్ వెపన్ సిస్టమ్‌తో శత్రు ముప్పులకు ప్రతిస్పందన...**
- **అమెరికా నౌకాదళం యుద్ధ సన్నద్ధత ప్రదర్శన...**

**వాషింగ్టన్:** అమెరికా నౌకాదళానికి చెందిన నిమిట్జ్ తరగతి విమాన వాహక నౌక యుఎస్ఎస్ నిమిట్జ్ పసిఫిక్ మహాసముద్రంలో లైవ్ ఫైర్ వ్యాయామాలను నిర్వహించింది. ఈ వ్యాయామాల్లో నౌకపై ఉన్న నావికులు ఎమ్‌కే-15 ఫాలాంక్స్ క్లోజ్-ఇన్ వెపన్ సిస్టమ్, మార్క్-38 25 మిల్లీమీటర్ మెషిన్ గన్, అలాగే .50 కాలిబర్ మెషిన్ గన్‌లను ఉపయోగించి కాల్పులు జరిపారు. ఈ వ్యాయామం ద్వారా సముద్రంలో ఎదురయ్యే తక్షణ ముప్పులకు ఎలా ప్రతిస్పందించాలనే అంశంపై నౌకాదళ సిబ్బంది శిక్షణ పొందారు. సమీప దూరంలో వచ్చే శత్రు క్షిపణులు, డ్రోన్లు లేదా ఇతర ప్రమాదకర లక్ష్యాలను ఎదుర్కొనేందుకు ఫాలాంక్స్ క్లోజ్-ఇన్ వెపన్ సిస్టమ్ కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం యుఎస్ఎస్ నిమిట్జ్ అమెరికా మూడవ నౌకాదళ కార్యాచరణ పరిధిలో తన కార్యకలాపాలను కొనసాగిస్తోంది. షెడ్యూల్ ప్రకారం నౌకను వర్జీనియాలోని నార్ఫోక్ నౌకాశ్రయానికి తరలించే ప్రక్రియలో భాగంగా ఈ వ్యాయామాలు నిర్వహిస్తున్నట్లు అమెరికా నౌకాదళం వెల్లడించింది. ఈ లైవ్ ఫైర్ వ్యాయామం ద్వారా సముద్ర భద్రతలో తమ సన్నద్ధతను మరోసారి అమెరికా నౌకాదళం ప్రదర్శించిందని అధికారులు తెలిపారు. ఈ వ్యాయామాలకు సంబంధించిన చిత్రాలను నౌకాదళ ఫోటోగ్రాఫర్ పీటర్ కె. మెక్‌హడ్డాద్ చిత్రీకరించారు.

## ఎల్పీజీ కొరతపై ప్రధాని స్పందించాలి




**న్యూఢిల్లీ:** దేశంలో ఎల్పీజీ కొరతపై పార్లమెంట్‌లో ప్రధాని మోదీ స్పందించాలని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నప్పటికీ మిడిల్ ఈస్ట్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై ప్రధాని స్పందించడం లేదని ఆయన విమర్శించారు. దేశంలో ఇంధన సరఫరా పరిస్థితిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో జరుగుతున్న యుద్ధ పరిస్థితులు ప్రపంచ ఇంధన మార్కెట్‌పై ప్రభావం చూపుతున్నాయని చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దేశంలో గ్యాస్ సరఫరాపై ప్రజల్లో ఆందోళనలు నెలకొన్నాయని అన్నారు. అయితే ఈ కీలక అంశంపై ప్రధాని ఇప్పటివరకు మాట్లాడకపోవడం ఆశ్చర్యకరమని వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు మోదీ భయపడుతున్నారనే విమర్శలు కూడా చేశారు. అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో దేశ ప్రయోజనాలను కాపాడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. దేశంలో ఎల్పీజీ కొరతను త్వరగా నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ఇంధన సరఫరాపై ఆందోళనలు




**న్యూఢిల్లీ :** మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో కొనసాగుతున్న యుద్ధం ప్రపంచ ఇంధన మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపుతోంది. ముడి చమురు, ఎల్పీజీ, ఎల్ఎన్‌జీ సరఫరాలపై ఈ యుద్ధం ప్రభావం గట్టిగా పడింది. ముఖ్యంగా ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడుల నేపథ్యంలో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ప్రపంచంలో అత్యంత కీలకమైన సముద్ర మార్గంగా భావించే హార్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో ముడి చమురు సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దీని ప్రభావం భారత్ సహా అనేక ఆసియా దేశాలపై పడింది. దిగుమతులు తగ్గిపోవడంతో ఎల్పీజీ సిలిండర్ల కొరత తలెత్తింది. దీంతో ఇంధన సరఫరాపై ప్రజల్లో ఆందోళనలు పెరుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు రవాణాలో ఇరవై శాతానికి పైగా హార్మూజ్ జలసంధి మార్గం ద్వారా జరుగుతుంది. ఈ మార్గం మూసివేయడంతో ముడి చమురు తీసుకువెళ్తున్న నౌకలు మధ్యలోనే నిలిచిపోయాయి. ఫలితంగా అంతర్జాతీయ మార్కెట్లో పెట్రోలియం ఉత్పత్తుల ధరలు భారీగా పెరిగాయి. సరఫరా గొలుసు కూడా దెబ్బతింది. ఇక ఇంధన కొరతపై పుకార్లు కూడా ప్రజల్లో ఆందోళనను పెంచుతున్నాయి. పెట్రోల్, డీజిల్ సరఫరా కూడా ప్రభావితం కావచ్చనే భయంతో చెన్నై సహా తమిళనాడులోని అనేక ప్రాంతాల్లో పెట్రోల్ పంపుల వద్ద వాహనదారులు పొడవైన క్యూలలో నిలబడుతున్నారు. కొందరు తమ వాహనాలకు మాత్రమే కాకుండా అదనంగా నీటి డబ్బాలు, బకెట్లలో కూడా ఇంధనాన్ని నిల్వ చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంధన లభ్యతపై భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నప్పటికీ యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ప్రజల్లో ఆందోళనలు తగ్గడం లేదు. పరిస్థితి కొనసాగితే నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం, రవాణా వ్యవస్థపై ప్రభావం పడే అవకాశముందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## అయిత సత్యనారాయణ సేవలు అభినందనీయం:గోలి సంతోష్



**గజ్వేల్ మార్చ్ 12 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ కు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గోలి సంతోష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయిత సత్యనారాయణ సేవలు అభినందనీయం అని నాచారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవానికి ఎంతోమంది వద్ద విరాళాలను సేకరించి వాటిని ఆలయం ఇఓ కు అందజేశారని, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రసాదం దాతలకు అందజేస్తూ, అందరిని ఆధ్యాత్మికత వైపు పయనించే విధంగా కృషి చేస్తున్న అయిత సత్యనారాయణ, నిత్యం వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ అన్నదాన కార్యక్రమాల్లో ముందు వరుసలో ఉంటూ,సేవే పరమావధిగా ముందుకు సాగుతున్న అయిత సత్యనారాయణ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు


## ఉగాది సమ్మేళనాన్ని విజయవంతం చేయండి



**-దేశపతి శంకర్ శర్మ...**

**గజ్వేల్ మార్చ్ 12 మన వార్త ప్రతినిధి** శ్రీ పరాభవ నామ సంవత్సరం సందర్భంగా ఉగాది కవి సమ్మేళనము, పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమాలను విజయవంతం చేయాలని దేశపతి శంకర్ శర్మ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య తరపున బ్రాహ్మణ బంధువులందరికి నమస్సులని, ఈ నెల 15.3.2026 ఆదివారం రోజున శ్రీ పరాభవ నామ సంవత్సరం సందర్భంగా ఉగాది కవి సమ్మేళనము, పంచాంగ ఆవిష్కరణ శ్రీ సత్యసాయి బాబా మందిరంలో నిర్వహించబడుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాస్యబ్రహ్మ డా. శంకరనారాయణ విచ్చేస్తున్నారని, బ్రాహ్మణ బంధువులందరు కుటుంబ సమేతంగా విచ్చేసి విజయవంతం చేయగలరని కోరారు. సమయం కవి సమ్మేళనం. సా.3 నుండి 5 వరకు, ఆ తరువాత పంచాంగ ఆవిష్కరణతో కార్యక్రమం 6 గంటలకు ముగుస్తుందని తెలిపారు. కవి సమ్మేళనానికి సంబంధించి కవులు మీ పేర్లను, మీతో పాటుగా తెలిసిన వారు ఎవరైనా సరే, పేర్లను సంఘ ఉపాధ్యక్షులు రాయారావు విశ్వేశ్వర్ రావు, 9849302525 నంబరుకు పంపించగలరు.

## 20 వ వార్డ్ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ ను సన్మానించిన అయిత సత్యనారాయణ



**గజ్వేల్ మార్చ్ 12 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 20 వ వార్డ్ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిసి చిరు సన్మానం చేసిన కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 వ వార్డ్ అభివృద్ధి లో, ప్రజల సమస్యల పరిష్కారం లో వారు చూపిస్తున్న నిబద్ధత అభినందనీయమని అత్తిలి శ్రీనివాస్ స్వతంత్ర అభ్యర్థిగా గెలిచినప్పటికీ రాజకీయాలకు అతీతంగా వార్డు ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని మున్సిపాలిటీలో 20వ వార్డును ఆదర్శవంత వార్డుగా తీర్చిదిద్దడం కోసం చేస్తున్న వారి కృషి అభినందనీయమని అన్నారు, వార్డ్ ప్రజలకు కులమతాలకు అతీతంగా అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు,అనంతరం కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో మా మీద నమ్మకంతో ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ 20 వార్డు అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు

## కొమరవెల్లి సుధాకర్ కు ఘన సన్మానం



**గజ్వేల్ మార్చ్ 12 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రముఖ వ్యాపారవేత్త ఆర్యవైశ్య సీనియర్ నాయకులు కొమరవెల్లి సుధాకర్ ను సన్మానించిన కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొమరవెళ్ళి సుధాకర్ వ్యాపారంలో రాణిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలలో ముందు వరుసలో ఉంటున్నారని నాచారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం కోసం కూడా వారు విరాళం అందజేశారు అని,వివిధ సందర్భాల్లో గజ్వేల్ లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆర్యవైశ్య నితన్నదాన సత్రాలకు విరాళాలు అందజేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని వారికి చిరు సన్మానం చేసి నాచారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి లడ్డు ప్రసాదం అందజేయడం జరిగిందని, వారికి వారి కుటుంబానికి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దివ్య ఆశీస్సులు ఉండాలని, అయ్యప్ప గోమాత ముక్కోటి దేవతల అనుగ్రహం కలకాలం ఉండాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో లయన్ దొంతుల సత్యనారాయణ,సాయి సుధీర్,రాజేష్,తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మి నరసింహుడిని దర్శించుకున్న గవర్నర్ దంపతులు...

**-పోలీసు గౌరవ వందనం స్వీకరించిన గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల...**

**-స్పటిక లింగానికి అభిషేకం చేసిన గవర్నర్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 12** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్



శుక్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ్మస్వామి పుణ్యక్షేత్రాన్ని గురువారం కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. రాష్ట్ర గవర్నర్ కు ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య , జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ , రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి , రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి గవర్నర్ కు పూల మొక్కలు బహుకరించి ఘన స్వాగతం పలికారు. తొలుత రాష్ట్ర గవర్నర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. వేద పండితులు , అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి భావానీ శంకర్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు , వేద పండితులు ఆలయ సంప్ర దాయంతో పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు. గవర్నర్ ధ్వజ స్తంభం వద్ద మొక్కి స్వామి వారి అంతరాలయం లోఅర్చన పూజలు నిర్వహించారు. కార్య నిర్వాహణాధికా స్వామి వారి మెమొంటోను అందచేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి స్వామి వారి ప్రసాదాన్ని గవర్నర్ కు అందచేశారు. అనంతరం అనుబంధ దేవాలయం శ్రీ పర్వత వర్ధిణి సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో స్పటిక లింగానికి అభిషేకం చేసిన గవర్నర్ దంపతులు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ మురళి గుప్తను సన్మానించిన అయిత సత్యనారాయణ



**గజ్వేల్ మార్చ్ 12 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామానికి చెందిన ఆర్యవైశ్య జర్నలిస్ట్ గుడిశెట్టి మురళి జన్మదినం సందర్భంగా వారికి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ పట్టణ ఉపాధ్యక్షులు అయిత సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారదులు జర్నలిస్టులు అని, మన వార్త రిపోర్టర్ గుడిశెట్టి మురళి గుప్తా సేవలు అభినందనీయమని, జర్నలిస్టు వృత్తిలో వారు చూపిస్తున్న నిస్వార్థ సేవ, సమాజంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలకు చేరవేస్తూ, బాధ్యతాయుత జర్నలిజం చేస్తున్న మురళి అభినందనీయులు అని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, అన్ని వర్గాల ప్రజల వార్తలు వెలుగులోకి తెస్తూ ముఖ్యంగా ఆర్యవైశ్యుల సామాజిక సేవా కార్యక్రమాలను వార్తా రూపకంగా నియోజకవర్గ, రాష్ట్రవ్యాప్తంగా తెలిసే విధంగా వారు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు

## టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ గా కవ్వంపల్లి సత్యనారాయణ


**-ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారీగా తరలిన బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు...**

**బెజ్జంకి, మార్చి 12(మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు టీపీసీసీ ఎస్సి సెల్ చైర్మన్ గా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రమాణ స్వీకారం



చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు బెజ్జంకి మండలం నుండి హైదరాబాద్ కు భారీ ఎత్తున బయలుదేరి ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ బాధ్యతలు లభించడం పార్టీ కార్యకర్తలకు కుడా గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చేర్మెన్ పులి కృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,అక్కరవేణి పోచయ్య, రాసూరి మల్లికార్జున్,రావుల నర్సయ్య,ఆయా గ్రామాల సర్పంచ్ లు గూడెల్లి శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ నేత జిల్లా బ్రహ్మం కుమారుడు రామకృష్ణ వివాహం



**-రామకృష్ణ అఖిల వివాహానికి హాజరైన సిపిఐ శ్రేణులు...**

**మధిర, మార్చి12( మన వార్త),:**మధిర మున్సిపాలిటీలో ని మడుపల్లి గ్రామ సిపిఐ సెక్రటరీ జల్లా బ్రహ్మం కుమారుడు రామకృష్ణ వివాహం..మడుపల్లి గ్రామానికి చెందిన వేల్పుల శ్రీనివాసరావు కుమార్తె అఖిలతో ఘనంగా జరిగింది.గురువారం జరిగిన ఈ వివాహ వేడుకకు సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు,సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు,పంగా శేషగిరిరావు, తలారి రమేష్,అన్నవరపు సత్యనారాయణ, రంగు నాగ కృష్ణ,శిలువేరు శ్రీనివాసరావు, ఊట్ల కామేశ్వరరావు,ఊట్ల మరుధ్వతి,నరసింహారావు గోపి, మడుపల్లి సిపిఐ గ్రామ శాఖ కార్యకర్తలు తదితరులు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## రైల్ నగర్ కాలనీలో 28 లక్షల సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మార్చ్ 12 మన వార్త :** తుర్కపల్లి బొల్లారం డివిజన్ లోని రైల్ నగర్ కాలనీలో సబ్ లేన్లలో 28 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నేడు శ్రీకారం చుట్టారు. స్థానిక కాలనీ సభ్యులు మరియు అసోసియేషన్ ప్రతినిధుల అభ్యర్థన మేరకు ఈ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రముఖ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు సహకారంతో ప్రారంభించబడింది. స్థానిక నివాసితులకు మెరుగైన రహదారి సదుపాయం కల్పించేందుకు ఈ అభివృద్ధి పనులు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు మరియు కాలనీ నివాసితులు అశోక్, ప్రసాంత్ కుమార్, ఏకే సింగ్, రామ్ ప్రసాద్, తపన్, అలెగ్జాండర్, ఫణిగ్రాహి, మొహమ్మద్ హుస్సేన్, నాగులు, మూర్తి, రాంబాబు యాదవ్, రాజేష్, నిర్మల, అమీర్ ఖాన్, మదన గోపాల్, కె. శ్రీనివాస్, సుధ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, లడ్డూ రెడ్డి, వెంకటేష్ గౌడ్, నవీన్ యాదవ్, ప్రసాద్, నవీన్, శ్రీనివాస్ రెడ్డి, స్వామి, దేవా, కొండల్ రెడ్డి, నరేష్, సందీప్ రెడ్డి, ప్రసాద్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మరియు కాలనీ ప్రజలు కలిసి కాంగ్రెస్ నాయకుడు శ్రీశైలం యాదవ్ జన్మదినాన్ని కేక్ కట్ చేసి ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి మచ్చబొల్లారం మున్సిపల్ పరిధి 190 మరియు 191 డివిజన్ల ఇన్‌చార్జ్, మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ పాల్గొని పనుల ప్రారంభాన్ని పర్యవేక్షించారు. ఈ రోడ్డు పనులు పూర్తయితే కాలనీ ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుందని ఆయన తెలిపారు.

## అల్వాల్ ఎమ్మార్వో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్చ్ 12 మన వార్త :**అల్వాల్ ఎమ్మార్వో కార్యాలయంలో నిర్వహించిన కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి నియోజకవర్గ శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అర్హులైన 23 మంది లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చెక్కులను అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబాల ఆడపడుచుల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు కల్యాణ లక్ష్మి స్కీం మరియు షాది ముబారక్ స్కీం పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాల కింద తులం బంగారం అందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు. తులం బంగారం అందిస్తే పేద కుటుంబాలకు మరింత ఉపశమనం కలుగుతుందని, ప్రభుత్వం వెంటనే ఆ హామీని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ ఎమ్మార్వో రాములు, డిప్యూటీ తాసిల్దార్ పృథ్వి, రెవెన్యూ సిబ్బంది, మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్,మాజీ కార్పొరేటర్లు సబితా అనిల్ కిషోర్ గౌడ్, శాంతి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, డిల్లి పరమేష్, శోభన్ బాబు, లక్ష్మణ్ యాదవ్, వెంకన్న, చిన్న యాదవ్, శ్రీధర్ గౌడ్, సంపత్ యాదవ్, శరణగిరి, భాస్కర్ రెడ్డి, అరవింద్, అరుణ్, పవన్, రేవంత్ రెడ్డి, శ్యామ్, మహేష్, సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలి



**-రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే అసెంబ్లీ ముట్టడి చేస్తాం...**

**-వనపర్తి జిల్లా వడ్డెర నాయకులు...**

**పెబ్బేరు.మార్చి 12 (మన వార్తప్రతినిధి)**తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు దేవరాజు అధ్యక్షతన ఈరోజు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి వచ్చే బడ్జెట్ అసెంబ్లీ సమావేశంలో వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి వడ్డెర కుల అభివృద్ధికి 1000 కోట్ల నిధులు కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో వడ్డెర నాయకులు మాట్లాడుతూ వడ్డెర కుల అభ్యున్నత కోసం వడ్డెర కులాన్ని (బిసి) జాబితా నుండి తొలగించి (ఎస్టి) జాబితాలో చేరుస్తామని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల వడ్డెర సంఘం బహిరంగ సభలో ప్రకటించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మహబూబ్నగర్ ఎంపీగా ఉన్న సమయంలో వడ్డెర కులాన్ని (ఎస్టి) లో చేర్చాలని కేంద్రానికి లేఖ రాశారు. 2023 ఎమ్మెల్యే ఎలక్షన్ లోని జూడో యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ అనేక బహిరంగ సభలో వడ్డెర కులాన్ని (ఎస్టి) జాబితాలో చేరుస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టో 31వ పేజీ 5వ లైన్ లో వడ్డెర కులానికి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి సరిపడా నిధులు కేటాయిస్తామని మేనిఫెస్టోలో పొందపరిచారు. స్వరాష్ట్రం ఏర్పడ్డాక అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం వడ్డెర్లను ఏనాడు పట్టించుకోలేదని. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశ్రయించారు, కానీ మా వడ్డెర్ల ఓట్లను వేయించుకొని ఎమ్మెల్యేలుగా గెలిచి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వడ్డెర్లను మర్చిపోయి వడ్డెర్లకు ఇచ్చిన హామీలు మర్చిపోయారు. ప్రభుత్వం ఏర్పడి 27నెలలు గడుస్తున్న వడ్డెర్ల అభ్యున్నత గురించి ఎక్కడ మాట్లాడిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రేపు జరగబోయే బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలలో వడ్డెర్ల గురించి ప్రస్తావించి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల నిధులు కేటాయించి మరియు వడ్డెర కులాన్ని (ఎస్టి) జాబితాలో చేర్చుటకు అసెంబ్లీలో బిల్లు పెట్టి కేంద్రానికి పంపాలి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించని ఎడల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వడ్డెర్లందర్నీ కూడగట్టుకొని అసెంబ్లీ ముట్టడి చేయడానికి సిద్ధంగా ఉన్నామని వడ్డెర నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల అధ్యక్షులు రాజు వనపర్తి మండల అధ్యక్షులు రాజు, పెబ్బేరు మండల ఉపాధ్యక్షులు రామకృష్ణ, మరియు నరసింహ, వనపర్తి మండల యూత్ అధ్యక్షులు కురుమూర్తి, డి ప్రభాకర్, డి కురుమూర్తి వివిధ మండలాల వడ్డెర నాయకులు పాల్గొన్నారు

## రావుట్ల గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక కార్యక్రమం



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) మార్చి 12** సిరికొండ మండలం రావుట్ల గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో అర్హులైన వారికి రూ. 99 వేల ప్రజాపాలన పథకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొని పథకాల అమలుపై చర్చించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అలాగే ప్రజలు సమస్యలు ఉంటే అధికారులకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అల్వాల్ తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్చి 12 మన వార్త :**అల్వాల్ తహసీల్దార్ కార్యాలయంలో అర్హులైన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి నియోజకవర్గ శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాల ఆడపడుచుల వివాహాలకు ఆర్థిక సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి స్కీం మరియు షాది ముబారక్ స్కీం పథకాలు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాల ద్వారా లబ్ధి పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి,సబితా కిషోర్, మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, అల్వాల్ ఎమ్మార్వో రాములు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే లబ్ధిదారుల కుటుంబాలను అభినందించి వారి భవిష్యత్తు సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.

## అట్టహాసంగా చక్కెర పరిశ్రమ ప్రారంభం...



**– సంతోషం వ్యక్తం చేసిన రైతులు...**


**జహీరాబాద్, మార్చి 12 (మన వార్త):** జహీరాబాద్ ప్రాంత రైతులకు ముఖ్య ఆధారంగా ఉన్న చక్కెర కర్మాగారం మళ్లీ ప్రారంభం కానుండడంతో స్థానిక రైతులు సంతోషం వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం కొత్తూరు బి గ్రామంలో ఉన్న చక్కెర పరిశ్రమలో మరమత్తులు చేసి గురువారం పూజలు నిర్వహించారు. ఓంకార్ సాఖర్ కార్ఖాన ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్ నంబర్ 17 పేరుతో పరిశ్రమ యజమానులు గ్రామ సర్పంచ్ ప్రతినిధి మల్లికార్జున్, గ్రామ కార్యదర్శి సంగారెడ్డి, గ్రామ ఆయా పార్టీల నాయకులు, నర్సింహారెడ్డి, ధర్మేందర్, బాబు, రైతులు పాల్గొని పూజలు చేశారు. అనంతరం ఎద్దుల బండ్లపై తెచ్చిన చేరుకును క్రసింగ్ కొరకు ట్రయల్ చేశారు. పరిశ్రమ ప్రాంగణంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో యజమాని ఓంరాజ్ భోశ్రే మాట్లాడుతూ చక్కెర కర్మాగారానికి పూర్వ వైభవం తీసుకువచ్చి, స్థానిక జహీరాబాద్ ప్రాంతంలో పండించే చేరుకును రైతుల మద్దతుతో మొత్తం క్రసింగ్ చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. మిగతా చక్కెర పరిశ్రమలు ఇచ్చే చెరుకు మద్దతు ధర కంటే అధికంగా ఇచ్చి రైతులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సర్పంచ్ ప్రతినిధి మల్లికార్జున్ మాట్లాడుతూ చక్కెర పరిశ్రమ పునఃప్రారంభంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని, యాజమాన్యం రైతులకు సరైన చెరుకు ధరను ఇవ్వాలని కోరారు. అనంతరం కొందరు రైతులు మాట్లాడుతూ, మూతపడ్డ చెరుకు పరిశ్రమ మళ్ళీ గానుగ ఆడించడానికి సిద్ధం కావడంతో తమ గుండెల్లో ఆనందం నిండిందని అన్నారు. చెరుకు పరిశ్రమ మళ్ళీ ప్రారంభం కావడంతో ఇక్కడి ప్రాంతానికి కళ వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పరిశ్రమ వైస్ చైర్మన్ సాగర్ మార్తాండే, అఫ్రోజ్ పటేల్, కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి మల్లికార్జున్, దిడిగి సర్పంచ్ ప్రతినిధి సోమప్ప, ఉప సర్పంచ్ సురేష్, మాజీ సర్పంచ్ నర్సింలు, సిడిసి సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 200 ఫీట్ల రోడ్డు వద్దు 150 ఫీట్లు చేయండి అల్వాల్ ప్రజల డిమాండ్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్చి 12 మన వార్త:**అల్వాల్ పరిధిలోని లోతుకుంట నుండి బొల్లారం వరకు ప్రతిపాదితంగా ఉన్న రాజీవ్ రహదారి రోడ్ ఎక్స్టెన్షన్ ప్రాజెక్ట్ నేపథ్యంలో నిర్వాసితులుగా మారే ప్రమాదంలో ఉన్న స్థానిక ప్రజల సమస్యలపై లోతుకుంటలోని శుభ శ్రీ గార్డెన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మల్కాజ్గిరి నియోజకవర్గ శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బాధితుల సమస్యలను వినిపించుకున్నారు. లోతుకుంట నుండి బొల్లారం వరకు ప్రతిపాదించిన రాజీవ్ రహదారి విస్తరణలో భాగంగా రహదారి వెడల్పును 200 ఫీట్లుగా నిర్ణయించడం తో అనేక ఇండ్లు, దుకాణాలు, వ్యాపార సంస్థలు ప్రభావితమవుతున్నాయి. ఈ నేపథ్యంలో తమకు ఎదురవుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడా నికి నిర్వాసితులు, సీనియర్ సిటిజన్స్, వృద్ధులు మరియు వారి కుటుంబ సభ్యులు కలిసి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశం లో స్థానికులు మాట్లాడుతూ జేబీఎస్ నుండి షామీర్‌పేట్ వరకు ప్రతిపాదించిన ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్ట్‌లో భాగంగా రహదారి వెడల్పును 200 ఫీట్ల నుంచి 150 ఫీట్లకు తగ్గించాలని కోరారు. ప్రస్తుతం ప్రతిపాదించిన 200 ఫీట్ల విస్తరణ అమలు అయితే అనేక కుటుంబాలు తమ ఇళ్లు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని, దశాబ్దాలుగా ఇక్కడే నివసిస్తూ జీవనం సాగిస్తున్న తమకు ఇది తీవ్ర ఇబ్బందిని కలిగిస్తుందని పేర్కొన్నారు. అల్వాల్ రైతు బజార్ సభ్యులు మరియు రాజీవ్ రహదారి ప్రాపర్టీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ రోడ్డు వెడల్పును 150 ఫీట్లకు తగ్గిస్తే కనీసం కొంతమందికి అయినా ఉపశమనం లభిస్తుందని తెలిపారు. ప్రస్తుతం ప్రతిపాదిత విస్తరణ కారణంగా తమ ఇళ్లు,దుకాణాలు కోల్పోతున్న వారికి ఎంత నష్టపరిహారం అందిస్తారో కూడా స్పష్టత లేకపోవడంతో స్థానికుల్లో తీవ్ర ఆందోళన నెలకొన్నదని వివరించారు. ఈ సమావేశంలో రాజీవ్ రహదారి ప్రాపర్టీ ఓనర్స్ జేఏసీ అధ్యక్షులు డాక్టర్ పాలకుర్తి సుధాకర్, సతీష్ గుప్తా, నేమూరి శ్రీధర్ గౌడ్, అల్వాల్ రైతు బజార్ రైతాంగ సభ్యులు దాదాపు 200 మంది, స్థానిక ప్రజలు, మహిళలు, వృద్ధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొన్న ప్రజలు తమ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు.

## బస్వాపురం రిజర్వాయర్ కాలువను పరిశీలించిన భువనగిరి ఎమ్మెల్యే



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 12** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గురువారం రోజు న్యూ దిప్తి హోటల్ దగ్గర ఉన్న బస్వాపురం రిసార్వాయర్ నుండి బునాదిగాని కాలువకు వెళ్లే కాలువను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన యుద్ధ ప్రాతిపాదికన పనులు పూర్తి చేయించి , నీళ్లు ఎలా వస్తున్నాయని పరిశీలించి అన్ని గ్రామాలకు సమానంగా నీళ్లు వెళ్లేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. రైతుల కళ్ళలో సంతోషాన్ని చూడడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఆయన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ తంగళ్లె పల్లి శ్రీవాణి , జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ అవేజ్ చిస్తీ , నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్ , పోతంశెట్టి వెంకటేశ్వర్లు , కౌన్సిలర్లు జాలిగం విఘ్నేష్ , బింగి నరేష్ , జంగిటి వినోద్ , బొంతల నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద శివనూర్ గ్రామంలో డిజిటల్ పంటల సర్వే నిర్వహించిన వ్యవసాయ అధికారులు...



**చేగుంట మార్చి 12 ( మన వార్త ప్రతినిధి)** చేగుంట మండలం పెద్ద శివనూర్ గ్రామంలో డిజిటల్ పంట సర్వే నిర్వహించారు మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ పొలాలను పరిశీలించి రైతుల వివరాలు త్వరగా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి భువనేశ్వరి, చేగుంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ అన్నం ఆంజనేయులు, గ్రామ వాలంటరీ హరీష్, అన్నం కుమార్, అప్పల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు హాల్ టికెట్లు,ఎగ్జామ్ ప్యాడ్స్, స్టేషనరీ పంపిణీ చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్చి 12 మన వార్త :**మల్కాజ్గిరి నియోజకవర్గంలోని వెంకటాపురం డివిజన్ దొడ్డి అల్వాల్ సుభాష్ నగర్‌లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు హాల్ టికెట్లు, ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు స్టేషనరీ సామగ్రిని మల్కాజ్గిరి నియోజకవర్గ శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితంలో ఒక కీలక మలుపు అని అన్నారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదివి, క్రమశిక్షణతో ముందుకు సాగితే తమకు ఇష్టమైన రంగాల్లో తప్పకుండా రాణించగలరని తెలిపారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని నిరంతర శ్రమతో చదువుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థానాలను చేరుకోవచ్చని సూచించారు. స్థానిక బీఆర్ఎస్ నాయకుడు నేమూరి శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టేషనరీ సామగ్రిని ఎమ్మెల్యే విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయినీ–ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, లక్ష్మణ్ యాదవ్, అరవింద్, శరణగిరి, ప్రభాకర్ గౌడ్, జనార్ధన్, శంకర్, కన్నా గౌడ్, పవన్, రేవంత్, సతీశ్ తదితరులు హాజరయ్యారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి



**–పోతినేని సుదర్శన్ రావు...**

**మధిర మార్చి12( మన వార్త):**సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు. సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశం స్థానిక బోడెపుడి భవన్ నందు జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో మొక్కజొన్న పంట ఇప్పటికే చేతికి వచ్చింది. కష్టపడి పండించిన మొక్కజొన్న రైతు తక్కువ ధరలకే ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి ఖమ్మం జిల్లాలో అత్యధికంగా సాగు చేసిన మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. రైతులకు అందించాల్సిన పంట సహాయాన్ని కాలం గడిచిపోయినప్పటికీ అందించడంలో వైఫల్యం చెందారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమం రైతు సంక్షేమం గురించి ఆలోచించకుండా రోజువారి రాజకీయాల్లో మంత్రులు ఎవరికి వారు బిజీగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వం రైతాంగం పై పేద ప్రజలపై కనికరం లేదని, యూరియా అందించడంలోనూ రుణమాఫీ చేయడంలోనూ పంట సహాయము అందించడంలోనూ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు దివెల వీరయ్య మంద సైదులు డివిజన్ నాయకులు పాపినేని రామ నరసయ్య కిలారి సురేష్ పట్టణ కార్యదర్శి పడకంటి మురళి ఎర్రుపాలెం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ ఓట్ల శంకర్రావు బంధం శ్రీనివాసరావు గౌర్రాజు ధనలక్ష్మి గుండ్లపల్లి రమణమ్మ హనుమంతరావు వెంకట్రావు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం ఇచ్చిన రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కడ్తాల్ మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్

**–నిరుపేద వాంకు డోవత్ ధోళి కుటుంబానికి 5000 రూపాయల తక్షణ సాయం...**



**కల్వకుర్తి. మార్చ్ 12 మన వార్తా ప్రతినిధి** కడ్తాల్ గ్రామపంచాయతీ గుర్లకుంట తండా కు చెందిన వాంకుడోవత్ దోళి అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. అతని కుటుంబం నిరుపేద కుటుంబం అని తెలుసుకున్న రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ స్వయంగా మృతుని ఇంటికి వెళ్లి పరామర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి తన రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం చేసి మీ కుటుంబానికి నేనున్నానని భరోసా కల్పించి భవిష్యత్తులో కూడా ఏ సహాయ సహకారాలు కావాలన్నా తన ట్రస్టు అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. మృతుని కుటుంబ సభ్యులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ. గిరిజన రాష్ట్ర నాయకులు హనుమానాయక్. వార్డు సభ్యులు రవినాయక్. మాజీ డైరెక్టర్ లయక్ అలీ. నాయకులు సోమ్లా. మోహన్. రవి. మునిష్. హెచ్. ఆర్. మహేష్. శీను. జగన్. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వివాహానికి 5000 వేల ఆర్థిక సాయంఅందజేసిన గంప వెంకటేష్ గుప్తా



**కల్వకుర్తి. మార్చి12 మన వార్త ప్రతినిధి** కడ్తాల్ మండలంలోని నిరుపేద వివాహానికి గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మాజీ ఎంపిటిసి లచ్చిరాం నాయక్, గడ్డమీద తండా ఉపసర్పంచ్ రమణలతో కలిసి పెళ్లికూతురు శివాని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు ఆర్థిక సహాయం అందజేస్తూ వారికి చేయూత అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చందు, రమణ, సురేష్, రవి,సోమ్లా,బన్సీలాల్,మల్లేష్, చందర్,హేమ, ప్రవీణ్,గణేష్. రమేష్, బాలాజీ, పాండు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి S M సెహగల్ ఫౌండేషన్ లక్ష్యం...



**చిన్న శంకరంపేట మార్చి 12( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం జంగా రాయి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల భవనానికి హెచ్డిఎఫ్సి పరివర్తన్ సహకారంతో ఎస్ ఏం సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు పది లక్షల రూపాయల వ్యయంతో పాఠశాలకు స్మార్ట్ టీవీ, విద్యార్థుల కు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం కోసం లైబ్రరీ అదేవిధంగా విద్యార్థులకు ఆరోగ్యకరమైన సురక్షితమైన నీరు అందించేందుకు ఆర్వో ప్లాంట్, అంగన్వాడి విద్యార్థులకు మరుగుదొడ్లు, అంగన్వాడి కేంద్రంలో బాల పెయింటింగ్స్, ప్లే కిట్స్ అందజేశారు నూతనంగా ఏర్పాటు చేసిన మరుగుదొడ్లను ఆర్వో వాటర్ ప్లాంట్ ను నేడు ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెచ్డిఎఫ్సి పరివర్తన అమిత్ నామ్ దేవ్ హాజరై వాటిని ప్రారంభించారు, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎంపీపీ భాగ్యలక్ష్మి మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పాఠశాల సిబ్బంది, అంగన్వాడీ టీచర్,వారిని శాలువా పూల బొకేలతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్డిఎఫ్సి పరివర్తన్ మరియు ఎస్ఎం సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల అభివృద్ధి పనులు చేపట్టడం చాలా అభినందనీయమని గ్రామ అభివృద్ధికి సెహగల్ ఫౌండేషన్ చేపడుతున్న పనులు మరిచిపోలేనివని మాజీ ఎంపీపీ భాగ్యలక్ష్మి తెలిపారు, గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా అభినందియమని వారు అన్నారు, ఈ సందర్భంగా సేహగల్ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకే పాఠశాల అభివృద్ధి కోసం పనులు చేపట్టడం జరుగుతుందని గ్రామీణ ప్రాంతాల్లో పేద విద్యార్థులే ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తారు కాబట్టి వారికోసం సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలో మెరుగైన విద్యా వాతావరణం కల్పించడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని పాఠశాల భవనానికి పునరుద్ధరణ పనులతో పాటు విద్యార్థుల కోసం లైబ్రరీ స్మార్ట్ టీవీ ఏర్పాటు చేయడం జరిగిందని అంతేకాకుండా త్రాగునీటి సౌకర్యం కోసం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మి గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, బందెల సుధాకర్, HDFC ప్రతినిధి అమిత్ నామ్ దేవ్,ఎస్ ఎం సెహగల్ ఫౌండేషన్ ప్రతినిధులు నీరజ్ దూబే, అఖిలేష్ శర్మ, ప్రాజెక్టు కోఆర్డినేటర్ గౌతమ్, అగ్రికల్చర్ స్పెషలిస్ట్ మణిదీప్, కమ్యూనిటీ మొబిలైజర్ కావ్య రెడ్డి, విజయ, సివిల్ ఫీల్డ్ అసిస్టెంట్ నవీన్, ఫీల్డ్ అసిస్టెంట్ మిథిలేష్, అకౌంటెంట్ అనిల్,

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో సర్పంచులకు కౌన్సిలర్లకు శిక్షణ




**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 12** ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల పై పూర్తి అవగాహన చేసుకుని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు గ్రామాలలో , వార్డులలో అందించి జిల్లాను అభివృద్ధి లో ముందు ఉంచాల్సిన బాధ్యత సర్పంచులు , వార్డు కౌన్సిలర్లు , చైర్ పర్సన్ లపై ఉందని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం రోజు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా భువనగిరి పట్టణంలోని వి. కన్వెన్షన్ , న్యూ వివేరా లో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు , సర్పంచులకు , చైర్ పర్సన్ లకు ఒకరోజు అవగాహన శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా రాష్ట్ర గేయం వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు కొనసాగుతుందని , సర్పంచులు , వార్డు మెంబర్లు , చైర్ పర్సన్ లు గ్రామాలలో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేదవారికి అమలు చేసేలా చూడాలన్నారు. గత రెండు సంవత్సరాల వ్యవధిలో రైతు రుణమాఫీ , రైతు భరోసా , మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , ఇందిరమ్మ ఇండ్లు , 200 యూనిట్లు ఉచిత విద్యుత్ , నూతన రేషన్ కార్డుల జారీ , సన్న బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం అమలు చేసిందన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకొని గ్రామాలను అందంగా తీర్చి దిద్దే విధంగా పనులు చేపట్టాలన్నారు. అవసరమైన నీరును ఆలేరు నియోజక వర్గంలో అన్ని చెరువులు నింపడం జరిగిందన్నారు. రాబోవు కాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి గ్రామాలలో , పట్టణాలలో నీటి ఎద్దటి లేకుండా సమస్యలు పరిష్కరించాలన్నారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచులు వార్డు మెంబర్లు ప్రజలకు ఏ సమస్య ఉందో తెలుసుకుని వారికి అవసరమైన సాగు నీరు , పారిశుధ్యం , వీధి దీపాలు , ఇతర అభివృద్ధి పనులను గ్రామాలలో చేపట్టాలన్నారు. ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అవుతున్నందున 5 ఏళ్ల పాలన సజావుగా నిర్వహించి ప్రజలకు మెచ్చి నచ్చి నట్టుగా సేవలు అందించాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ , అభివృద్ధి పనులు అర్హులైన ప్రతి పేదవారికి అందించే బాధ్యత గ్రామ సర్పంచులు , వార్డు మెంబర్లు , చైర్ పర్సన్ లదేనని అన్నారు. సాగునీటికి అన్ని చెరువులను నింపు కున్నామని ఎక్కడైనా సమస్య ఉంటే అక్కడికి వెళ్లి సమస్యలు పరిష్కరించాలని ఏ సమస్య ఉన్న పరిష్కరించే బాధ్యత నాదని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర రావు , జడ్పీ సీఈవో శోభారాణి , జిల్లాలోని అన్ని మండలాల చైర్మన్లు , వార్డు మెంబర్లు , సర్పంచులు , కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో త్వరలో స్టాప్ స్కిల్స్ కమ్యూనికేషన్ స్కిల్స్ పైన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం




**మన వార్త ప్రతినిధి గంభీరావుపేట మండలం మార్చి 12** గంభీరావుపేట మండల కేంద్రంలో డిగ్రీ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం తాజాగా ఇచ్చిన ఉత్తర్వులు ఆదేశించి కరీంనగర్లోని శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు 100 రోజుల ప్రాథమిక ఇవ్వడం జరిగింది దానిలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేట విద్యార్థులతో నైపుణ్యాన్ని పెంపొందించి పనిలో భాగంగా స్టాప్ స్కిల్స్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ ని రెండు రోజులు వర్క్ షాప్ నిర్వహించేందుకు విశ్వవిద్యాలయం వారు అనుమతులు ఇచ్చారు ఈ రెండు రోజులు వర్క్ షాప్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అగ్రహారంలో మరియు జ్యోతిబాపూలే డిగ్రీ కళాశాల ఎల్లారెడ్డిపేట వారు పాల్గొంటారని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి తెలియజేశారు ఈ వర్క్ షాప్ నిర్వహించే తేదీలను త్వరలో తెలియజేస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం ప్రభాకర్ డాక్టర్ వై ఆంజనేయులు డాక్టర్ జె శ్రావణ్ కుమార్ డాక్టర్ ఆదివిష్ణు వివాని బి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## మన వార్త కథనానికి స్పందన కొనసాగిన ఉపాధి పనులు...



**చిన్న శంకరంపేట మార్చి 12 ( మన వార్త ప్రతినిధి)**మనవార్త కథనానికి చిన్న శంకరంపేట మండల ఉపాధి హామీ పథకం అధికారులు స్పందించారు సూరారం గ్రామంలో ఎట్టకేలకు ఉపాధి కూలీలకు పనులు కల్పించారు, చిన్న శంకరంపేట మండలం సూరారం గ్రామంలో ఉపాధి కూలీల ఫోటోలు క్యాప్చర్ కాకపోవడంతో ఫీల్డ్ అసిస్టెంట్ పనులు నిరాకరించారు దీంతో మనవార్త పత్రికలో వార్త రావడం జరిగింది స్పందించిన అధికారులు నేడు సూరారం గ్రామంలో ఉపాధి పనులు కొనసాగుతున్న ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు, ఉదయం 8 గంటలకే ఉపాధి కూలీలు సూరారం గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో ఉపాధి పనులలో భాగంగా కందకాల తవ్వకం పనులు నిర్వహించారు, ఉపాధి కూలీల ఫోటోలు ఉదయం 8 గంటలకే క్యాప్చర్ కావడం జరిగింది ఎన్ ఎం ఎం ఎస్ యాప్ ద్వారా ఫోటో క్యాప్చర్ చేసి పనులు చేపట్టారు, ఈ సందర్భంగా ఉపాధి కూలీలు మాట్లాడుతూ మన వార్త పత్రికలో వార్త ప్రచురణ కావడంతో అధికారులు స్పందించి నేడు ఉదయం 8 గంటలకే కూలీల ఫోటోలు క్యాప్చర్ అయ్యే విధంగా సిస్టం సెట్ చేయడం జరిగిందని ఈనెల 11వ తేదీ ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు ఫోటో క్యాప్చర్ కొంతమందియే కావడం జరిగిందని విషయాన్ని తెలపడంతో వారు మన వార్త పేపర్లో ప్రచురణ చేయడం వల్ల అధికారులు స్పందించి నేడు మాకు పనులు చేపట్టినందుకు సంతోషంగా ఉందని వార్తా కథనాలను ప్రచురణ చేసి కూలీలకు న్యాయం చేసినందుకు ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ సంపత్ కుమార్ మాట్లాడుతూ సూరారం గ్రామంలో ఉపాధి పనులలో ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా హాజరు అప్లికేషన్ సాంకేతిక లోపం ఉండడం వల్ల ఫోటో క్యాప్చర్ కాలేదని, ఈ విషయం పేపర్లో వార్త రావడం జరిగిందని విషయం తెలుసుకొని నేడు పనులు జరుగుతున్న ప్రదేశానికి వచ్చి ఉపాధి కూలీలకు ఇబ్బందులు కలగకుండా నూతనంగా వచ్చిన సిస్టం ద్వారా ఫోటో క్యాప్చర్ చేసి పనులు కొనసాగించడం జరిగిందని ఎంపీడీవో ఆదేశాల మేరకు పనులు పరిశీలించి ఉపాధి కూలీలకు ఇబ్బంది కలగకుండా వారికి పనులు కల్పించే విధంగా మరో ఐదుగురికి ఈ యాప్ మొబైల్ ద్వారా వారికి అవగాహన కల్పించి ప్రతిరోజు ఉపాధి పనులు జరిగే విధంగా చూడడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సంపత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి నాంపల్లి, ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణారెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ భానుప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## 16వ వార్డులోసీ.సీ.రోడ్ పనులను ప్రారంభించిన మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్




**కల్వకుర్తి. మార్చ్12.మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి మున్సిపాలిటీ 16వ వార్డులో కౌన్సిలర్ ఎలక్షన్ లో ఇచ్చిన హామీ ప్రకారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైనా సీ.సీ.రోడ్ పనులను కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ కౌన్సిలర్ ఎలక్షన్లలో 16వ వార్డు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు సి.సి.రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందని మన ప్రాంత ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఉండడం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహాయ సహకారాలతో సి.సి.రోడ్డు సాంక్షన్ చేయించడం జరిగిందని వారిద్దరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ అధికారులకు సిసి రోడ్ పనులను నాణ్యతగా త్వరిత గతిన చేపట్టాలని బృంగి ఆనంద్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చిన్న రాంరెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,నాయకులు నర్సింహా, రామకృష్ణ,బాలగౌడ్, బాల్ రెడ్డి, దామోదర్ గౌడ్, రాం పర్వతాలు,బంగారి, కేశవులు, శివ, యాదయ్య, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ బోర్డ్, జిహెచ్ఎంసి ఎవరి బాధ్యత.? చెత్తతో నిండిన కాలనీలు



**అల్వాల్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మార్చి 12 మన వార్త :**సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ మరియు అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధుల మధ్య ఉన్న సరిహద్దు ప్రాంతంలో చెత్త సమస్య రోజు రోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. ముఖ్యంగా రత్న కాలనీ, సాయిరాం కాలనీ, టీచర్స్ కాలనీ ప్రాంతాల్లో రోడ్డుపైనే భారీగా చెత్త గుట్టలు పేరుకుపోయి స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఇంకా ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఈ చెత్త గుట్టలకు కొద్ది దూరంలోనే కంటోన్మెంట్ ఆసుపత్రి ఉండటం. ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి కుటుంబ సభ్యులు ఇదే మార్గం గుండా వెళ్లాల్సి వస్తోంది. అయితే చెత్త నుంచి వస్తున్న దుర్వాసనతో పాటు దోమలు, ఈగలు అధికంగా ఉండటంతో రోగులు మరియు ప్రజలు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. ఆరోగ్య సేవలు అందించాల్సిన ఆసుపత్రి సమీపంలోనే ఇలాంటి పరిస్థితి ఉండటం పై ప్రజలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెత్త పేరుకుపోవడం వల్ల దోమలు, ఈగలు అధికంగా పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. సమీపంలో నివాసాలు ఉండటంతో పాటు ఆసుపత్రి కూడా ఉండటం వల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశముందని వారు పేర్కొంటున్నారు. స్థానికులు పలుమార్లు కంటోన్మెంట్ బోర్డ్ అధికారులకు, అలాగే జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి శాశ్వత పరిష్కారం చూపలేదని ఆరోపిస్తున్నారు. కొన్నిసార్లు చెత్తను తొలగించినప్పటికీ మళ్లీ కొన్ని రోజుల్లోనే అదే పరిస్థితి ఏర్పడుతోందని వారు అంటున్నారు. ప్రాంతం ఎవరి పరిధిలో ఉందో స్పష్టత లేకపోవడం వల్ల అధికారులు బాధ్యత తప్పించుకుంటున్నారని కాలనీవాసులు విమర్శిస్తున్నారు. రెండు ప్రభుత్వ సంస్థల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల ప్రజలే ఇబ్బందులు పడుతున్నారని వారు అంటున్నారు. కాలనీవాసులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ వెంటనే ఈ ప్రాంతాన్ని పరిశీలించి రోడ్డుపైన పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించాలని కోరుతున్నారు. అలాగే ఇక్కడ చెత్త వేయకుండా చర్యలు తీసుకోవడంతో పాటు చెత్త బిన్లు ఏర్పాటు చేసి రోజూ చెత్త సేకరణ జరిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా కంటోన్మెంట్ బోర్డ్ మరియు జిహెచ్ఎంసి అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. లేదంటే కాలనీవాసులు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం రత్న కాలనీ, సాయిరాం కాలనీ, టీచర్స్ కాలనీ ప్రాంతాల్లో చెత్త సమస్య ప్రజల జీవనానికి పెద్ద సవాల్‌గా మారింది. "ఆసుపత్రి దగ్గరే చెత్త గుట్టలు ఉండటం సిగ్గుచేటు" అని స్థానికులు మండిపడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా మేల్కొని చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## వధూవరులను ఆశీర్వాదించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్...



**–హాజరైన సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 12** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని ఎస్ వి ఎస్ కన్వెన్షన్ హాల్లో సిపిఐ ఏఐటీయూసీ నాయకులు సామల శోభన్ బాబు కుమార్తె ఆకాంక్ష మరియు శ్రీకాంత్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , సిపిఐ జాతీయ కార్యదర్శి మునుగోడు మాజీ శాసన సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి , సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జని రత్నాకర్ రావు , సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి , జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ , జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవైస్ చిస్తి , కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగల్లపల్లి రవికుమార్ , పోత్నాక్ ప్రమోద్ కుమార్ , పోతంశెట్టి వెంకటేశ్వర్లు , కౌన్సిలర్ జాలిగం విగ్నేష్ , సరగడ అమర్ , ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బందారపు వెంకటేష్ , ఎం.డి ఇమ్రాన్ , కళ్లెం కృష్ణ గౌడ్ , ఉప్పల ముత్యాలు , పేరబోయిన మహేందర్ , తిరుమలేష్ , పిల్లి శంకర్ , గనబోయిన వెంకటేష్ , సామల భాస్కర్ , సామల చిట్టి , గోపగాని రాజు , బిజెపి నాయకులు రత్నపురం బలరాం , సుర్వి శ్రీనివాస్ , చంద మహేందర్ , ఉడుత భాస్కర్ , సిపిఎం నాయకులు మాయ కృష్ణ , గడ్డం వెంకటేష్ , వనం రాజు , సిపిఐ నాయకులు అన్నేమైన వెంకటేష్ , పుట్ట రమేష్ , పోలేపాక యాదయ్య, సల్వాద్రి రవీందర్ , గణేష్ , ప్రసాద్ , మహిపాల్ , ముంతాజ్ బేగం , లక్ష్మి , సంధ్య , నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమావేశం...




**మన వార్త గంభీరావుపేట మార్చి 12** భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో నేడు కార్యక్రమ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జ్ గంగాడి మోహన్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు పార్లమెంట్ పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికలలో మరియు మున్సిపల్ ఎన్నికలలో బిజెపి నాయకులు ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనందుకు గాను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ మార్చ్ 14 శనివారం ఉదయం 6 గంటలకు కరీంనగర్లోని మహాశక్తి అమ్మవారు ఆలయం నుండి కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం వరకు 40 కిలోమీటర్ల మేరా అంజన్న ఆశీర్వాద పాదయాత్రను చేపట్టడం జరిగింది ఈ పాదయాత్రకు గంభీరావుపేట మండల నాయకులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్ ఉపాధ్యక్షులు నర్సింలు దేవరాజు నాయకులు డాక్టర్ సత్యనారాయణ దేవరాజు రవీందర్ నరసింహులు దేవేందర్ యాదవ్ రవీందర్ నాయక్ ఎల్లం నరేష్ భాస్కర్ నాయక్ రాజు తిరుపతి దేవేందర్ నాయక్ నాయకులు పాల్గొన్నారు

## నాగం పేట గ్రామంలో కూరగాయల మార్కెట్ ప్రారంభం



**మన వార్తా ప్రతినిధి గంభీరావుపేట మండలం మాచి 12** గంభీరావుపేట మండల కేంద్రం నాగంపేట గ్రామంలో ఈరోజు నూతనంగా కూరగాయల మార్కెట్ ప్రారంభించారు నాగంపేట సర్పంచ్ ముద్దుల రాజు రెడ్డి ఆధ్వర్యంలో నాగంపేట గ్రామస్తుల సహకారంతో మార్కెట్ ప్రారంభం చేయడం జరిగింది నాగంపేట పాలకవర్గం మరియు అన్ని పార్టీ ల నాయకుడు కలిసి నిర్ణయం తీసుకొని కొత్తగా కూరగాయల మార్కెట్ను ప్రారంభించారు

## 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తాం...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 12** జిల్లాలో రబి లో సుమారు 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా ఉందని , రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం రోజు మినీ మీటింగ్ హాల్ లో సివిల్ సప్లై మేనేజర్ , సివిల్ సప్లై అధికారులు , అగ్రికల్చర్ , కో -ఆపరేటివ్ , మెప్మా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నాలుగు లక్షల యాభై వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని అన్నారు. జిల్లాలో 330 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కేంద్రాల్లో గన్ని బ్యాగులు , టార్పాలిన్లు , మాయిచ్చర్ మిషన్లు , ప్యాడి క్లీనర్ , తూకం పరికరాల వంటి అన్ని సదుపాయాలు ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. గన్ని బ్యాగుల కొరత , రవాణా సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసు కోవాలని , మిల్లులకు ధాన్యం తరలించిన వెంటనే దిగుమతి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వేసవికాలం నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు , టెంట్లు , కుండల్లో చల్లటి మంచినీరు , నీడ ఏర్పాట్లు తప్పని సరిగా చేయాలన్నారు. ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం వివరాలను ట్రక్ షీట్ లో నమోదు చేసి రికార్డులు నిర్వహించాలని ఆదేశించారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పార దర్శకంగా కొనుగోలు నిర్వహించాలని ఆయన అధికారులకు సూచించారు. తదుపరి ఖరీఫ్ 2025-26 సి ఎంఆర్ బియ్యం డెలివరీ పూర్తి చేయాలని పౌర సరఫరాల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , సివిల్ సప్లై డిఎం హరికృష్ణ , సివిల్ సప్లై రోజారాణి , వ్యవసాయ అధికారి రమణారెడ్డి , ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఐసీసీ యూత్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**మన వార్త ప్రతినిధి గంభీరావుపేట మార్చి 12** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని గంభీరావుపేట మండల కేంద్రంలోని జామా మసీదులో ఈరోజు ఐసిసి యూత్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జామా మసీద్ ఇమాన్ మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మహమ్మద్ యాసీన్ రఘు భాష మొహమ్మద్ నవీన్ అలీ మొహమ్మద్ మోహిష్ ఖలీల్ రిజ్వాన్ ఖాన్ షేబాజ్ తాబేజ్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు

## పోగొట్టుకున్న సెల్ ఫోను ఎస్సై రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో బాధితునికి అందజేత




**ఎల్లారెడ్డిపేట మార్చి12: (మన వార్త ప్రతినిధి)**పోగొట్టుకున్న సెల్ ఫోను భద్రంగా పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి ఎస్సై రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో బాధితునికి అందజేయడం జరిగినది ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన మస్కూరీ శీను అనే అతను రాజన్నపేటకు వెళుతుండగా దారిలో తన సెల్ ఫోను కిందపడిపోగా, ధూమాల గ్రామ బ్రిడ్జి దగ్గరలో మొగుళ్ళ మధు, అను అతనికి అట్టి ఫోన్ దొరకగా పోలీస్ స్టేషన్కు వచ్చి అప్పజెప్పగా అతని చేతుల మీదుగా మస్కూరు శ్రీనుకు ఇవ్వడం జరిగింది. దొరికిన ఫోనును నిజాయితీగా అప్పజెప్పిన మొగుళ్ళ మధును ఎస్సై రాహుల్ రెడ్డి,గారు ప్రత్యేకంగా అభినందించినారు.

## నిందితుడు కేతవత్ రవికి 380 ఐసిసి కేసులో జైలు శిక్ష



**–ఆర్మూర్ గౌరవ న్యాయమూర్తి శ్రీమతి భవ్య తీర్పు ఇవ్వడం జరిగింది...**

**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్త) మార్చి 12**సిరికొండ పోలీస్ స్టేషన్ ఎస్సై జె రామకృష్ణ మాట్లాడుతూ సిరికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన Cr.No. 31/2019 U/s 380 IPC కేసుకు సంబంధించి ఈరోజు కోర్టు తీర్పు వెలువడినది.వివరాల్లోకి వెళితే, తేదీ 05.05.2019 రోజున మెట్టు మరి తాండ గ్రామం, సిరికొండ మండలం నివాసి అయిన కేతావత్ రవి నా/శీ సంగ్య అనే వ్యక్తి, ఫిర్యాది అజ్మీర్ బులిబాయి ఇంట్లో కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో అక్రమంగా ఇంటిలోకి ప్రవేశించి, ఇంటిలోని బీరువాలో నుండి రూ.50,000/- నగదును దొంగతనం చేసినాడు.ఈ ఘటనపై సిరికొండ పోలీస్ స్టేషన్లో Cr.No.31/2019 U/s 380 IPC కింద కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్కు పంపడం జరిగింది. అనంతరం కేసును కోర్టులో విచారణకు ప్రవేశపెట్టడం జరిగింది.కేసు విచారణ పూర్తయ్యాక ఈరోజు గౌరవనీయులైన 1st AJFCM కోర్టు, ఆర్మూర్ లో గౌరవ న్యాయమూర్తి శ్రీమతి భవ్య శ్రీ గారు నిందితుడు కేతావత్ రవి కు ఒక సంవత్సరం సాదా జైలు శిక్ష మరియు రూ.5,000/- జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది.ఈ కేసు విచారణలో సహకరించిన పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు. అని సిరికొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐ. జె.రామకృష్ణ తెలిపారు


## కరెంట్ సబ్ స్టేషన్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్...



**–ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 12** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని తాళ్లగూడెం గ్రామంలో రైతులకు మెరుగైన విద్యుత్ సౌకర్యం అందించేందుకు నిర్మించిన నూతన కరెంట్ సబ్ స్టేషన్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య గురువారం రోజున ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సబ్ స్టేషన్ ప్రారంభంతో తాళ్లగూడెం , బహుపేట , మాసాయిపేట , ధర్మారెడ్డి గూడెం సహా సుమారు 15 కు పైగా గ్రామాల రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుందన్నారు. దీని వల్ల రైతులు వ్యవసాయ బావులు , మోటార్లు సులభంగా నడుపుకుని సాగు పనులు సకాలంలో నిర్వహించుకునే అవకాశం కలుగుతుందన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ,రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు , విద్యుత్ శాఖ అధికారులు , స్థానిక నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రజాసేవ చేయాలి...



**ములుగు మార్చి 12 మనవార్త** గ్రామాల్లోని సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు గ్రామ ప్రజలను తమ కుటుంబ సభ్యులుగా భావిస్తూ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం ములుగు మండలం ఇంచర్ల గ్రామం లోని ఎం.ఆర్. ఫంక్షన్ హాల్ లో జిల్లా స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా నూతనంగా ఎన్నికైన ములుగు జిల్లాలోని గ్రామ సర్పంచులకు,మున్సిపల్ కౌన్సిలర్లకు మహిళా, శిశు సంక్షేమ,సెర్ప్, వైద్య ఆరోగ్య, విద్యా మరియు సంక్షేమ శాఖలు,పర్యావరణ, వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, మార్కెటింగ్, సహకార, పౌర సరఫరాల, మున్సిపల్ (పురపాలక), పంచాయతీ రాజ్, పోలీస్ రవాణా, గృహ నిర్మాణ, విద్యుత్, యువజన మరియు క్రీడా శాఖల పై శిక్షణ తరగతులు నిర్వహించగా మహిళా,శిశు సంక్షేమం క్యాంపు ద్వారా వైద్య పరీక్షలు జరిగిన అనంతరం 30 రోజుల్లో యు డి ఐ డి కార్డు పోస్ట్ ద్వారా నేరుగా తమ చిరునామాకు చేరుతుందని అనంతరం పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా ప్రతి పీహెచ్సీలో గ్రామీణ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని,ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్. మహేందర్ జి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపల్ చైర్మెన్ చింతనిప్పుల చంద్ర కళ, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, ఆర్డీఓ వెంకటేష్,జిల్లా అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు,సర్పంచులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు ప్లాస్టిక్ నివారణ పై అవగాహన కల్పించిన అధికారులు

**చేగుంట మార్చి 12 (మన వార్త ప్రతినిధి )** చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో సర్పంచ్ ప్లాస్టిక్ నివారణ కొరకు కిరాణా షాపుల యజమానులతో అవగాహన సదస్సు నిర్వహించారు, బాల్య వివాహాల నివారణ కొరకు వయస్సు లేకుండా వివాహాలు చేయడం కూడ నేరమని అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోమల జ్యోతి రాంరెడ్డి ఉపసర్పంచ్ చౌదరి శ్రీనివాస్. కార్యదర్శి చంద్రశేఖర్ వార్డు సభ్యులు. వడ్ల రాజు. గుండమైన నవీన్, చాకలి శ్యామల, నీల బిక్షపతి, కుమ్మరి రాజు, గుర్రాల రాజు, సతీష్ గౌడ్, వినోద్, మోయ రాజు, కొట్టురి శ్రీనివాస్, గుర్రాల గణేష్. రంగారెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## ముషినగర్ గ్రామము బట్టు సక్రు ఇంటి వద్ద చోరీ సంఘటన



**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్త ) మార్చి 12** సిరికొండ మండలం పోలీస్ స్టేషన్ ఎస్సై జె.రామకృష్ణ తెలిపిన వివరాలు తేదీ 11.03.2026 రోజున రాత్రి సుమారుగా 10:00 గంటల సమయంలో, ముషీర్ నగర్ గ్రామానికి చెందిన బట్టు సక్రు గారి ఇంటి వద్ద ఒక సంఘటన జరిగినది. అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు పాత కక్షలను మనసులో పెట్టుకొని, పథకం ప్రకారం బట్టు సక్రు గారి ఇంటిలోకి అక్రమంగా ప్రవేశించారు. వారు ఇంటి మెయిన్ డోర్ను పగలగొట్టి, ఇంట్లో ఉన్న వివిధ వస్తువులను ధ్వంసం చేశారు. అదేవిధంగా, ఇంటి బయట ఉన్న బాత్రూం గోడను కూడా కూల్చివేశారు.ఈ ఘటనపై ఫిర్యాదు అందిన మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించబడినది. ఘటనకు సంబంధించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అని సిరికొండ పోలీస్ స్టేషన్ ఎస్సై జె.రామకృష్ణ తెలిపారు.

## సోషల్ మీడియాపై పోలీసుల నిఘా...



**ఎల్లారెడ్డి పేట మార్చి 12 : (మన వార్తా ప్రతినిధి)**సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ మొదలైన వాటిలో వ్యక్తిగతంగా, మతవిద్వేషాలకు,రాజకీయాలకు,మరే ఇతర సంబంధించిన ఫెక్ మెసేజ్ లు, వీడియోలు, ప్రజలెవరూ పోస్ట్ లు చేయడం,ఫార్వార్డ్ చేయడం చేయవద్దని, దూషించుకోరాదని,ఒకవేళ ఎవరైనా ఇట్టి ఆదేశాలను ఉల్లంఘించి ఫార్వార్డ్ చేసిన పోస్ట్ చేసిన వారితో పాటుగా గ్రూప్ ఆడ్మిన్ లపై చట్టరీత్యా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోబడతాయిని ఎల్లారెడ్డిపేట ఎస్సై కే రాహుల్ రెడ్డి గారు తెలిపారు. ప్రతి ఒక్కరు ఎలాంటి ఉద్వేగాలకు లోనూ కాకుండా సంయమనం పాటిస్తూ శాంతి భద్రతల సంరక్షణకు పోలీస్ శాఖకు సహకరించాలని తెలిపారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు...



**చేగుంట మార్చి 12( మన వార్త ప్రతినిధి)** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల మహిళా సమాఖ్య- చేగుంట ఆధ్వర్యంలో వివిధ బ్యాంకు మేనేజర్ ల మరియు MS వారి సౌజన్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, గ్రామ సంఘం అధ్యక్షురాల్లు మరియు గ్రామ సంఘం విఓఏ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా వివిధ రకాల ఆటల పోటీలు, పాటల పోటీలు, నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ డిఆర్డిఓ సరస్వతి హాజరయ్యారు అనంతరం వారి చేతుల మీదుగా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో ముందు ఉండాలని మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే ఆ కుటుంబం బాగుంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎం బ్యాంక్ లింకేజి బాలరాజ్, మండల సమైక్య పాలకవర్గం, FPC పాలకవర్గం, ఏపిఎం, సీసీ లు, ఎంఎస్ఏ, ఎంఎస్ఓ, FPC, అకౌంటెంట్ మరియు అటెండర్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి మత్తుకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకోవద్దు : సీఐ డి. ప్రతాప్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లామార్చి 12 ( మన వార్త ప్రతినిధి )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మండల పరిధిలోని రామవరం గణేష్ మందిరం ప్రాంగణంలో మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కొత్తగూడెం టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. ప్రతాప్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం ఆరు డివిజన్లు, నాగయ్యగడ్డ, వనం దాస్ గడ్డ, పంజాబ్ గడ్డ, రాజేంద్రనగర్, వేణుగోపాలస్వామి మందిరం ప్రాంతం, పటేల్ బస్తీ, మేషన్ కాలనీ, ఎస్సీబీ నగర్, సీఆర్పీ క్యాంప్, ప్రశాంతి నగర్, 2 ఇంక్లైన్ గ్రామపంచాయతీ ప్రాంతాల గ్రామ ప్రజలు, డ్వాక్రా సంఘాల మహిళలు, అంగన్వాడీ సిబ్బంది, హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు మరియు పలువురు ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమం ప్రారంభానికి ముందు రామవరం సెంటర్లో మానవహారం ఏర్పాటు చేసి, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కల్పిస్తూ డీజే పాటలు, తాళమేళాలతో ర్యాలీ నిర్వహించారు. రామవరం సెంటర్ నుంచి గణేష్ మందిరం ప్రాంగణం వరకు ప్రదర్శనగా వెళ్లి అక్కడ సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ డి. ప్రతాప్ మాట్లాడుతూ నేటి యువత క్షణిక ఆనందం కోసం మాదకద్రవ్యాలకు బానిసలై చిన్న వయస్సులోనే నేరాలకు పాల్పడుతూ జైలు జీవితం అనుభవించడం దురదృష్టకరమన్నారు. యువత దేశ భవిష్యత్తు కాబట్టి గంజాయి వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఇతర ప్రాంతాల నుండి గంజాయిని తరలిస్తూ యువతను బానిసలుగా మార్చే వారిని గుర్తించి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.యువత ఉన్నత చదువులు చదివి సైంటిస్టులు, సైనికులు, న్యాయవాదులు, డాక్టర్లు, ఇంజనీర్లు, పారిశ్రామికవేత్తలు, వ్యవసాయ నిపుణులు, రాజకీయ నాయకులుగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా 12 నుండి 25 సంవత్సరాల మధ్య ఉన్న యువత మంచి మార్గాన్ని ఎంచుకుంటే వారి భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టూ టౌన్ సిఎస్ఐ నరేష్తో పాటు టూ టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విధుల్లో ఉన్న ఏఎస్ఐ ని బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు.....



**చిన్న శంకరంపేట మార్చి 12 ( మన వార్త ప్రతినిధి)**భార్యాభర్తలు అశోక్ సుశీల లు అదే గ్రామానికి చెందిన శ్రీనివాస్ తో గొడవ జరిగిందని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఫిర్యాదును అందుకున్న ఏఎస్ఐ విటల్ బాధితులను ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకుని రావాలని injured ఫామ్ రాసి ఆసుపత్రికి పంపించారు. కొద్దిసేపటి తర్వాత భార్య భర్తలపై దాడి చేసిన శ్రీనివాస్ పోలీస్ స్టేషన్కు చేరుకొని అశోక్ సుశీల భార్యాభర్తలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తనపై కేసు నమోదు చేస్తే పురుగుల మందు సేవించి చనిపోతానని విధులలో ఉన్న ఏఎస్ఐ విట్టలను బెదిరించారని అశోక్ పై ఏఎస్ఐ విటల్ ఫిర్యాదు చేయడంతో సెక్షన్ 226 బి.ఎన్.ఎస్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై నారాయణ గౌడ్తెలిపారు.

## పోలీస్ స్టేషన్ కు న్యాయం కొరకు ప్రజలు నిర్భయంగా రావాలి




**ఎల్లారెడ్డిపేట మార్చి 12 : (మన వార్తా ప్రతినిధి)** ఎల్లారెడ్డి పేట పోలీస్ సర్కిల్ పరిధిలోని ఎల్లారెడ్డిపేట,వీర్నపల్లి,గంభీరావుపేట మండలాల పోలీస్ స్టేషన్ ల పరిధిలోని అన్ని గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణ కు కృషి చేస్తామని ఎల్లారెడ్డిపేట నూతన పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓ.వెంకటేష్ పేర్కొన్నారు.నూతన సి ఐ గా పదవి బాధ్యతలు చేపట్టిన సి ఐ వెంకటేష్ ను గత 38 ఏళ్లుగా ఎల్లారెడ్డి పేట మండలంలో వివిధ దినపత్రికల్లో పనిచేసిన సీనియర్ జర్నలిస్టు ప్రస్తుతం అరుణప్రభ దినపత్రిక జిల్లా స్టాఫర్ గా పనిచేస్తూ ఎల్లారెడ్డి పేట బాధ్యతలు కూడా చూస్తున్న శ్రీనివాస్ రాజు , దిశ జర్నలిస్టు పెంటము శ్రీనివాస్,హెచ్ 5 చానల్ జర్నలిస్టు యమగొండ పద్మారెడ్డి,నేటి ప్రభాత దర్శిని జిల్లా జర్నలిస్ట్ పంజా సంపత్ కుమార్ లు కలిశారు.జర్నలిస్టుల సూచన మేరకు తన సర్కిల్ పరిధిలోని ప్రజలు న్యాయ సహాయం కొరకు నిర్భయంగా పోలీస్ స్టేషన్లకు రావాలని,చట్టపరంగా వారికి న్యాయం జరిగేలా చూస్తామని సి ఐ తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు విధులు నిర్వహిస్తారని సి ఐ తెలిపారు.శాంతి భద్రతలు కాపాడుటలో పోలీసులకు ప్రజలు సహకరించాలని సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలను,ప్రజా ప్రతినిధులను,అన్ని వర్గాల వారిని సి ఐ వెంకటేష్ కోరారు.

## వృద్ధాశ్రమాన్ని సందర్శించిన తొమ్మిదవ తరగతి విద్యార్థులు



**ఎల్లారెడ్డి పేట మార్చి 12 (మన వార్తా ప్రతినిధి)**9వ తరగతి తెలుగు పాఠ్యాంశములోని "తీయని పలకరింపు " పాఠము బోధనలో భాగమే వృద్ధాశ్రమ సందర్శన వృద్ధాప్యంలో ఉన్న వృద్ధుల జీవిత గాథలను విని చెలించిపోయిన విద్యార్థులు ఎల్లారెడ్డి పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుచున్న విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయబృందం గురువారం సందర్శించారు, 9వ తరగతి తెలుగు పాఠ్యాంశము "తీయని పలకరింపు " పాఠము బోధనలో భాగంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ వృద్ధుల ఆశ్రమం డే కేర్ సెంటర్ ను సందర్శించారు అక్కడ ఉన్న వృద్ధులను పలకరించడం, వారి ఆవేదనను సహృదయతతో అర్థం చేసుకోవడం, వారికి పండ్ల పంపిణీ చేయడం జరిగింది. వృద్ధులను పలకరించి.. వారి దీనగాథలను విన్న పాఠశాల విద్యార్థులు.. చలించిపోయారు. కన్నీరు మున్నీరు అయ్యారు. తమతమ ఇండ్లలో వృద్ధాప్యంలో ఉన్న తాతయ్యలు, నానమ్మలు అమ్మమ్మలను ప్రేమతో చూసుకుంటామని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుమల మనోహరాచార్యులు , ఉపాధ్యాయులు ముత్యాల శ్రీనివాస్ రెడ్డి అజ్మీర భీక్కు నాయక్ నర్ర అంజన్ రెడ్డి, ,న్యాత రమేష్.. ముత్యాల శంకర్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## రైతులతో శాస్త్రవేత్తలు చర్చా..



**జమ్మికుంట, మార్చి 12( మన వార్త ప్రతినిధి):**పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రం లో ఆత్మ వారి సౌజన్యంతో గురువారం రైతులతో శాస్త్రవేత్తలు చర్చాగోష్ఠి కార్యక్రమం నిర్వహించారు.ప్రస్తుతం ఉన్న నూతన వంగడాల గురించి, ఆయిల్ పామ్ పంట గురించి, ఉద్యానవన పంటల గురించి, పంటలలో వచ్చే వివిధ చిడపిడల నివారణ గురించి రైతులతో చర్చించారు. అదే విధంగ రైతుల సమస్యలను రైతు వారీగ చర్చిస్తూ వారి సమస్యలను నివృత్తి చేశారు. మరికొన్ని సమస్యలను అధికారులకు తెలియజేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ఆత్మ పిడి చత్రునాయక్, హుజురాబాద్ ఎడి. ఎ ఇ. సునీత, కె. వి.కే సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ వెంకటేశ్వర రావు, హెచ్ ఓ మంజువాణి, కె.వి.కె శాస్త్రవేత్తలు, ఆత్మ సిబ్బంది,కరీంనగర్, మానకొండూర్ డివిజన్ల నుండి 30 మంది రైతులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్ లో చైర్మన్ బస..



**జమ్మికుంట, మార్చి 12( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) స్థానిక బీసీ హాస్టల్ ను సందర్శించారు.సౌకర్యాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు.విద్య,భోజన, పలు వసతుల గురించి ఆరాతీశారు.శ్రద్ధగా చదువుకొని మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు,గురువులకు మంచి పేరు తేవాలని,ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఎందరో నిరుపేద విద్యార్థులు చదువులకోసం తల్లిదండ్రులకు దూరంగా హాస్టల్ లో వుంటూ విద్యను నేర్చుకుంటున్నారని,వారికి నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు.విద్యార్థులతో భోజనం చేసి రాత్రి హాస్టల్లో నే బస చేశారు.

## గుండె పోటుతో వృద్ధురాలు మృతి...

**-రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ అక్క కొంపెల్లి శ్యామల...**
**-పాడేమోసిన సబ్బని వెంకట్...**



**జమ్మికుంట/హుజురాబాద్ మార్చి 12( మన వార్త ప్రతినిధి);**హుజురాబాద్ మండలంలోని పెద్ద పాపయ్యపల్లి గ్రామంలో పద్మశాలి కులస్తులు,రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ అక్కకొంపెల్లి శ్యామల గురువారం రోజు ఉదయం గుండె పోటు తో మృతి చెందారు. కొంపెల్లి శ్యామల అంత్యక్రియలలో జెన్ ప్యాక్ట్ సీఈఓ ప్రముఖ సామాజికవేత్త సబ్బని వెంకట్ పాల్గొని పాడే మోశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంగెం ఐలయ్య, బిసి ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుక మారి శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్ప కాయల సాగర్, స్థానిక పద్మశాలి సంఘం అధ్యక్షులు సుంకేనపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ప్రభుత్వమే నిర్వహించాలి

**-ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల జీవో నెంబర్ 12ను వెంటనే రద్దు చేయాలి**
**రేపటి కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయండి...**
**-సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీధర్...**

**బోయిన్పల్లి మార్చి 12 ( మన వార్త )**బోయినిపల్లి మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీధర్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను ప్రైవేటు బీమా కంపెనీలకు ధారాదత్తం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 12 ద్వారా రూ. 346 కోట్లను నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు సంస్థలకు బదిలీ చేశారని, ఇది కార్మికుల పొట్ట కొట్టడమేనని ధ్వజమెత్తారు. తక్షణమే ఈ జీవోను సవరించి ప్రభుత్వమే నేరుగా సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు.ప్రధానంగా కార్మికులకు రక్త పరీక్షల పేరిట సిఎస్సి సంస్థ చేస్తున్న దోపిడీని అరికట్టాలని, హెల్త్ టెస్టుల పేరుతో బోర్డు నిధులను దుబారా చేయకుండా కార్మికులందరికీ హెల్త్ కార్డులు జారీ చేయాలని కోరారు. అలాగే సహజ మరణానికి ఇచ్చే నష్టపరిహారాన్ని రూ. 2 లక్షల నుండి రూ. 5 లక్షలకు పెంచాలని, 2009 నుండి పెండింగ్‌లో ఉన్న 12 లక్షల లేబర్ కార్డులను యుద్ధ ప్రాతిపదికన రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేశారు. 60 ఏళ్లు పైబడిన కార్మికులకు పెన్షన్, పిల్లల చదువులకు స్కాలర్‌షిప్స్, గృహవసతి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ డిమాండ్ల సాధనకై రేపు కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాను కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సుతారి సంఘం అధ్యక్షులు ఎడపల్లి బాబు, బొజ్జ శీను, రెడ్డివేని కనకయ్య, బొడ్డు రాజలింగం, బొడ్డు చిరంజీవి, మర్లపేట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న ఆలయ ఉప ప్రధానార్చకులకు అసిస్టెంట్ కమిషనర్ టైమ్ స్కేల్ మంజూరు



**వేములవాడ మార్చి 12 (మన వార్త )**వేములవాడ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఉప ప్రధానార్చకులుగా విధులు నిర్వహిస్తున్న ఐదుగురు ఉద్యోగులకు అసిస్టెంట్ కమిషనర్ టైమ్ స్కేల్ మంజూరైంది. ఈ మేరకు ఆలయ కార్యనిర్వహణాధికారి ఈవో రమాదేవి అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. అసిస్టెంట్ కమిషనర్ స్కేల్ పొందిన వారిలో ఉప ప్రధానార్చకులు పారువెల్లి భాను, కేశన్నగారి శ్రీకాంత్, చంద్రగిరి శరత్, నమిలికొండ రాజేశ్వర శర్మ మరియు తమ్మల విభాగం నుండి కటుకూరి వెంకటయ్య ఉన్నారు. వేములవాడ క్షేత్రంలో సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న వీరికి పదోన్నతితో కూడిన స్కేల్ లభించడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఈశ్వర్ సురేష్‌తో పాటు పలువురు ఆలయ ఉన్నతాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ సాధికారిత సంఘం బలోపేతమే లక్ష్యం: రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్

**-త్వరలో గ్రామ స్థాయి కమిటీల ఏర్పాటు సభ్యత్వ నమోదుకు శ్రీకారం!**
**-బీసీల ఆత్మగౌరవం కోసం రాజీలేని పోరాటం: ఉత్తర తెలంగాణ ఇంచార్జ్ పొలాస నరేందర్...**

**వేములవాడ మార్చి 12 ( మన వార్త)**వేములవాడ బీసీ సాధికారిత సంఘాన్ని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. బీసీల హక్కుల సాధన ఆత్మగౌరవ రక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న వారికి బాధ్యతలు అప్పగిస్తూ కమిటీల విస్తరణ చేపట్టారు. గురువారం వేములవాడలోని బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 50 మందికి రాష్ట్ర జిల్లా మండల స్థాయి నియామక పత్రాలను అందజేసి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కమిటీల విస్తరణ అత్యవసరమని పేర్కొన్నారు. త్వరలోనే గ్రామ స్థాయిలో పటిష్టమైన కమిటీలను ఏర్పాటు చేస్తామని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపడతామని వెల్లడించారు.ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జ్ పొలాస నరేందర్ మాట్లాడుతూ బీసీ సమస్యల పరిష్కారం కోసం రాజకీయాలకు అతీతంగా భారీ బహిరంగ సభను నిర్వహించబోతున్నట్లు ప్రకటించారు. ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంత అనే నినాదంతో ముందుకు సాగుతామని గత ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మా ఓట్లు మేమే వేసుకుంటామని మా సీట్లు మేమే దక్కించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెంగన మనోహర్‌ను రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మరియు మీడియా ఇంచార్జ్‌గా నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. వీరితో పాటు వివిధ కమిటీల్లో ఎన్నికైన 50 మందికి కొండ దేవయ్య పొలాస నరేందర్ లు రాజన్న కండువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్ జిల్లా బీసీ నేతలు చింతలకోటి రామస్వామి గౌడ్ గోగికారి రాజు చేను హేలపతి కుంభం రవి కత్రౌజు ప్రభాకర్ జాంపయ్య తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి రూ. 2.16 కోట్ల హుండీ ఆదాయం



**వేములవాడ మార్చి 12 ( మన వార్త )**వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని గురువారం అధికారులు వెల్లడించారు. గత 33 రోజుల కాలానికి గాను భక్తులు మొక్కుల రూపంలో సమర్పించిన కానుకలను లెక్కింపగా, నగదు రూపంలో రూ. 2,16,65,140/- ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. నగదుతో పాటు భక్తులు స్వామివారికి పెద్ద ఎత్తున బంగారు, వెండి కానుకలను కూడా సమర్పించారు. ఇందులో 161 గ్రాముల మిశ్రమ బంగారం, 10 కిలోల 900 గ్రాముల మిశ్రమ వెండి లభించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ హుండీ లెక్కింపు ప్రక్రియ ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి, కరీంనగర్ ఏసీ ఆఫీస్ అధికారి రాజమౌళి పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బందితో పాటు రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై లైంగిక దాడి నిందితుడి అరెస్ట్...

**-ప్రేమ పేరుతో మోసం పోక్సో చట్టం కింద కేసు నమోదు...**
**-ప్రకటన విడుదల చేసిన డిఎస్పి ఏ. శ్రీనివాసులు...**

**చందుర్తి, మార్చ్ 12,మన వార్త.** మైనర్ బాలికను ప్రేమ పేరుతో లోబర్చుకుని, లైంగిక దాడికి పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన వాసాల వేణు కుమార్ (36) తండ్రి నర్సయ్య, వృత్తిరీత్యా ఏసీ మెకానిక్ హెల్పర్‌గా పనిచేస్తున్నాడు.ఇతను ఒక మైనర్ బాలికను ప్రేమ, పెళ్లి పేరుతో మాయమాటలు చెప్పి నమ్మించి, ఆమెపై శారీరక దాడికి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై జె. రమేష్ నిందితుడిపై కిడ్నాప్ మరియు పోక్సో (గూజూగా) చట్టం కింద కేసులు నమోదయ్యాయి. కేసు దర్యాప్తులో భాగంగా గురువారం నిందితుడు వేణు కుమార్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు, అతడిని కోర్టులో హాజరుపరిచి జుడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ ఎ. శ్రీనివాసులు వెల్లడించారు. మహిళలు, మైనర్ బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా లేదా అరాచకాలకు పాల్పడినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## వేములవాడలో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

**-ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో పట్టణాభివృద్ధి: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు...**

**వేములవాడ మార్చి 12 ( మనవార్త)** పట్టణ అభివృద్ధిలో భాగంగా వేములవాడ మున్సిపల్ పరిధిలోని పదవ వార్డు (కబ్రస్థాన్)లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం శ్రీకారం చుట్టారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కమిషనర్ సంపత్ కుమార్, వైస్ చైర్మన్ నరాల శేఖర్‌లు కౌన్సిలర్లు మరియు ముస్లిం పెద్దలతో కలిసి శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ, నిధుల మంజూరుతోనే ఈ అభివృద్ధి పనులు సాధ్యమవుతున్నాయని తెలిపారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నూతన పాలకవర్గం అంకితభావంతో పనిచేస్తుందని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రథమ ప్రాధాన్యమని ఆయన స్పష్టం చేశారు. అనంతరం, వార్డులో అభివృద్ధి పనులు చేపట్టినందుకు గాను ముస్లిం పెద్దలు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు కమిషనర్‌లను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పురపాలక అధికారులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## పదో తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి



**రాజన్న సిరిసిల్ల, మార్చి -12 (మన వార్త )**ఈ నెల 14 వ తేదీ నుంచి జిల్లాలో నిర్వహించే పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.పదో తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సంబంధిత జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్షలు ఈ నెల14 వ తేదీ నుంచి ఏప్రిల్ 15వ తేదీ వరకు నిర్వహించనున్నారని తెలిపారు. 7,317 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాసేందుకు 34 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు.పరీక్షా కేంద్రాల వద్ద పరీక్ష జవాబు పత్రాలను ప్రశ్నపత్రాలను తరలించే సమయంలో పటిష్ఠ బందోబస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు.పరీక్ష జరుగుతున్నంత సేపు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు.విద్యార్థుల సౌకర్యార్థం పరీక్ష సమయం అనుకూలంగా తగినంత బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్షలు కొనసాగే సమయంలో సమీప జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు.ప్రతి పరీక్ష కేంద్రంలో వసతులను ఏర్పాటు చేయాలని, ఏఎన్ఎం ను అందుబాటులో ఉంచి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆయా ప్రదేశాల్లో వెళ్లే ఆర్టీసీ బస్సులు సమయపాలన పాటించాలని తెలిపారు.సమావేశంలో ఏఎస్పీ చంద్రయ్య, డీటీఓ నవీన్ కుమార్, జిల్లా వైద్యాధికారి రజిత, ఆర్టీసీ, పోస్టల్, వైద్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలను సందర్శించిన కలెక్టర్



**తంగళ్ళపల్లి, మార్చి -12 (మన వార్త )**తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామ శివారులోని డా.బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలను కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని పలు విభాగాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ముందుగా కళాశాలలోని సాయిల్ సైన్స్, ఎంటమాలజీ, జెనెటిక్స్, ప్లాంట్ బ్రీడింగ్ విభాగాన్ని సందర్శించిన కలెక్టర్, అక్కడ నిర్వహిస్తున్న మట్టి, నీటి నమూనాల విశ్లేషణ విధానాలు, హాని కలిగించే కీటకాలు, వాటి నివారణ పద్ధతులపై అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు.పంటల మెరుగైన రకాలను అభివృద్ధి చేయడానికి చేపడుతున్న పరిశోధన కార్యక్రమాలపై అధ్యాపకులు, విద్యార్థులు కలెక్టర్ కు వివరించారు.మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి కళాశాలలో అందుతున్న వసతులు, మౌలిక సదుపాయాల కల్పన గురించి ఆరా తీశారు. సందర్శనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, కళాశాల అసోసియేట్ డీన్ సునీత దేవి, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ వైద్య సేవలపై వివరించాలి



**తంగళ్లపల్లి, మార్చి - 12 (మన వార్త )**ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి ప్రభుత్వ వైద్య సేవలపై వివరించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్ల పీహెచ్ సీని కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, రక్త పరీక్షలు చేసే ల్యాబ్, మందుల గది, ఇతర గదులు, ఆవరణ పరిశీలించారు. వ్యాక్సిన్లు, మందుల నిలువపై ఆరా తీశారు.రోజు ఆసుపత్రికి ఎందరు రోగులు వస్తున్నారని, ఎందరు గర్భిణులు వైద్య సేవలు పొందుతున్నారని ఆరా తీశారు. రోగులతో మాట్లాడారు. వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలపై అందరికీ అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలుపాలని సూచించారు.ఇక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఓ బి పై నుంచి దూకి యువకుడు ఆత్మహత్య..



**జమ్మికుంట, మార్చి 12( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట పట్టణంలోని రైల్వే వంతెన పై నుంచి గుర్తుతెలియని యువకుడు అహ్మాహత్యకు పాల్పడ్డాడు.స్థానికుల వివరాల ప్రకారం గురువారం సాయంకాలం వంతెన పై నుంచి కిందకి దూకాడు తీవ్ర గాయాలైన అతడిని గమనించి హుటాహుటిన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతుండగా మృతి చెందినట్లు సమాచారం.సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతుడు ఎవరు,ఆత్మహత్యకు గల కారణాల గురించి దర్యాప్తు చేస్తున్నారు.

## వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి అంశాలపై సమావేశం..



**జమ్మికుంట, మార్చి 12( మన వార్త ప్రతినిధి):**పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి అంశాలపై గురువారం పత్తి మార్కెట్ కార్యాలయంలో చైర్ పర్సన్ పుల్లూరు స్వప్నా సదానందం అధ్యక్షతన పాలకవర్గం సమావేశం నిర్వహించారు.మార్కెట్ అభివృద్ధికి పలు అంశాలపై చర్చించారు.ఈకార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి రాజా, వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి,సభ్యులు శ్రీపతి రెడ్డి,సునీల్,సతీష్,దీక్షిత్,శ్రీనివాస్,మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్( దిలీప్)తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగస్వామ్యులు కావాలి



**తంగళ్ళవల్లి, మార్చి - 12(మన వార్త )**ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు, వార్డు సభ్యులు భాగస్వామ్యులు కావాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. లిప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలిలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో గురువారం తంగళ్ళపల్లి మండలం జిల్లెలలోని బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక ఐదు దశలో కార్యక్రమాలు ఉన్నాయని వెల్లడించారు ఏప్రిల్ 2వ తేదీన మొదటి దశలో భాగంగా గ్రామ సభలు నిర్వహిస్తారని, రెండో దశలో ఏప్రిల్ 16వ తేదీన మండల స్థాయిలో కార్యక్రమాలు, మూడో దశలో మే 2వ తేదీన నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలు, నాలుగు దశలో మే 22వ తేదీన జిల్లా స్థాయిలో విస్తృత కార్యక్రమాలు, ఐదో దశలో జూన్ 2వ తేదీన రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించనున్నారని వివరించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక పై సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 3వ తేదీన ప్రకటించారని, 6వ తేదీన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు, విప్, ఎమ్మెల్యేల సమక్షంలో 99 రోజుల కార్యాచరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారని తెలిపారు. జిల్లాలో ఇప్పటిదాకా ఇందిరమ్మ ఇళ్లు 573 పూర్తి అయ్యాయని, మిగితా ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు. 3 లక్షల 91 వేల సిలిండర్లు 500 కే సరఫరా చేసామని, 46,492 మంది రైతులకు రూ.370 కోట్ల 75 లక్షల రుణ మాఫీ ప్రభుత్వం చేసిందని, లక్ష 26వేల మంది రైతులకు రైతు భరోసా అందించిందని, 22వేల 554 నూతన రేషన్ కార్డులు జారీ చేశామని, వివిధ గృహ జ్యోతి, ఉచిత బస్సు ప్రయాణం, ఇతర సంక్షేమ పథకాలతో లబ్ధి పొందుతున్నారని తెలిపారు.ప్రతి గ్రామం, మున్సిపాలిటీలో నిత్యం పారిశుద్య పనులు, రోడ్లు, మురుగు కాలువలు శుభ్రం చేయించాలని సూచించారు. ఇంటి పన్ను, ఇతర పన్నులు వసూలు చేయించాలని తెలిపారు. చెత్తను సేకరించి, తడి, పొడి చెత్తగా వేరు చేయాలని, సెగ్రిగేషన్ షెడ్లు పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న అన్ని కార్యక్రమాలపై తమ గ్రామం, మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో సమాచారం చేరవేయాలని, ఆయా కార్యక్రమాల్లో భాగస్వామ్యులు అయి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సంఘాల భవనాల నిర్మాణాల్లో వేగం పెంచాలని, జూన్ 2వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.. గత ఏడాది కాలంలో వివిధ నేరాల్లో 700 మంది మరణించారని, రోడ్డు ప్రమాదాల్లో 7వేల మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. ద్విచక్ర వాహనదారులు ప్రధానంగా హెల్మెట్ లేకుండా వెళ్తుండడంతో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. హెల్మెట్ ధరించాలని సూచించారు. ఎక్కువ ప్రమాదాలు డ్రంక్ అండ్ డ్రైవ్ తోనే అవుతున్నాయని తెలిపారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. కార్ వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, సైకిల్ నడిపే పిల్లలు దానికి వాడే హెల్మెట్ వినియోగించాలని తెలిపారు. త్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవ్ చేయవద్దని సూచించారుకార్యక్రమంలో డీఆర్డీఓ గీత, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, జిల్లా వైద్య అధికారి రజిత, మున్సిపల్ చైర్మన్లు రాజు, కళ, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ సునీత దేవి, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, గ్రామ సర్పంచ్ దుబ్బాక రజిత తదితరులు పాల్గొన్నారు.

## 40 డిగ్రీల ఎండ..40 కి.మీల పాదయాత్ర...

### 8 గంటల్లోనే కరీంనగర్ నుండి కొండగట్టుకు నడిచేలా బండి సంజయ్ ప్రణాళిక



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ "అంజన్న ఆశీర్వాద యాత్ర" పేరిట ఈనెల 14న జరపతలపెట్టిన "మహా పాదయాత్ర"కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. కరీంనగర్ లో రేపు 38 నుండి 40 డిగ్రీల సెల్సియస్ మేరకు వాతావరణం వేడి ఉండబోతున్నట్లు వాతావరణ శాఖ చెబుతున్నప్పటికీ అవేవీ లెక్క చేయకుండా 8 గంటల్లో ఏకబిగిన 40 కి.మీల మేరకు కాలినడకన కొండగట్టుకు చేరుకునేందుకు బండి సంజయ్ సిద్ధమయ్యారు. పాదయాత్ర పొడవునా కొండగట్టుకు నడిచే వెళ్లే భక్తులకు ఇబ్బంది లేకుండా మంచి నీళ్లు, మజ్జిగ, పులిహోర సహా అన్ని ఏర్పాట్లు చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు, భక్త మండళ్లు ముందుకు వచ్చాయి. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నాయి. మరోవైపు మేము సైతం అంటూ రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ శ్రేణులు కరీంనగర్ బాట పట్టేందుకు సమాయత్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా "అంజన్న ఆశీర్వాద యాత్ర" సజావుగా సాగేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై ఈరోజు (గురువారం) సాయంత్రం కరీంనగర్ లో బీజేపీ నాయకులు సమావేశమయ్యారు. బీజేపీ సీనియర్ నేత డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల ఇంఛార్జీ భండారి శాంతికుమార్, మోహన్ రెడ్డి, ఆయా జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపీ, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ కుమార్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. పాదయాత్ర జరిగే ప్రాంతాల్లో పర్యటించారు. కొండగట్టు వద్దకు వెళ్లి ఏర్పాట్లను పరిశీలించారు. మరోవైపు "అంజన్న ఆశీర్వాద యాత్ర"కు స్వాగతం పలికేందుకు బీజేపీ శ్రేణులు సమాయత్తమయ్యాయి. ఈ నేపథ్యంలో కరీంనగర్ నుండి కొండగట్టు వరకు అడగడుగునా బండి సంజయ్ కు మంగళహారతులు, పూల జల్లులు, వీర తిలకంతో స్వాగతం పలికేందుకు ఆయా ప్రాంతాల ప్రజలు, మహిళలు, కాషాయ సైనికులు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ నుండి కొండగట్టు వరకు పెద్ద ఎత్తున అలంకరణ చేసే పనిలో కాషాయ శ్రేణులు నిమగ్నమయ్యాయి. ప్రధానంగా 10వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలు జరుగుతున్నందున....పాదయాత్ర సందర్భంలో రోడ్డుపై ట్రాఫిక్ జాం కాకుండా క్రమశిక్షణతో నడుస్తూ అంజన్న ఆశీర్వాద యాత్రను విజయవంతం చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కాషాయ శ్రేణులను కోరారు. అదే సమయంలో పాదయాత్రలో పాల్గొనే వారంతా ఈ14న శనివారం ఉదయం 6 గంటలకే మహాశక్తి ఆలయానికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా ఆధ్యాత్మిక భావన పెంపొందించేలా భక్తి పాటలు, డీజే సౌండ్, డప్పు సప్పుళ్లతో నభూతో నభవిష్యత్ అనేలా "అంజన్న ఆశీర్వాద యాత్ర"ను విజయవంతం చేయాలని బండి సంజయ్ కుమార్ కోరారు.

## బంగారం ధరలు పెరుగుదల

**హైదరాబాద్:** బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి ముఖ్యమైన సమాచారం. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు మరోసారి పెరిగాయి. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, ఇరాన్‌కు సంబంధించిన యుద్ధ పరిస్థితులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రపంచ మార్కెట్లపై ప్రభావం చూపుతున్నాయి. ఈ పరిణామాల కారణంగా పసిడి ధరల్లో భారీ హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు కొంత తగ్గినా దేశీయ మార్కెట్‌లో మాత్రం వరుసగా రెండో రోజు పెరుగుదల నమోదైంది.అంతర్జాతీయ బులియన్ మార్కెట్‌లో స్పాట్ బంగారం ధర ఔన్సుకు 76 డాలర్లు తగ్గి 5,157 డాలర్ల వద్దకు చేరింది. అలాగే స్పాట్ వెండి ధర కూడా ఔన్సుకు 4.83 శాతం తగ్గి సుమారు 85 డాలర్ల స్థాయిలో ట్రేడవుతోంది. ఇరాన్ యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి కొనసాగుతుండటంతో బంగారం ధరలు తీవ్ర హెచ్చుతగ్గులను ఎదుర్కొంటున్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.ఇక దేశీయ మార్కెట్‌లో మాత్రం బంగారం ధరలు పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు 930 రూపాయలు పెరిగి 1,63,310 రూపాయలకు చేరింది. అలాగే 22 క్యారెట్ల నగల తయారీ బంగారం ధర 10 గ్రాములకు 850 రూపాయలు పెరిగి 1,49,700 రూపాయల వద్ద ట్రేడవుతోంది.ఇదిలా ఉండగా గత రోజు పెరిగిన వెండి ధర ఈరోజు స్థిరంగా కొనసాగుతోంది. హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి ధర ప్రస్తుతం 3,00,000 రూపాయల వద్ద కొనసాగుతోంది. అయితే అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు తగ్గుతున్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో దేశీయ మార్కెట్‌లో కూడా కొంత తగ్గుదల ఉండే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. మార్కెట్ పరిస్థితులు వేగంగా మారుతున్నందున కొనుగోలు చేసే ముందు తాజా ధరలు తెలుసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.


### పత్రిక ప్రకటన

#### షేర్ సర్టిఫికెట్లు పోయినవి

ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా పేరు పి. బాల ముకుందరావు భార్య ప్రేమ కుమారి పాట్కర్ (వయస్సు 83 ఏళ్లు) నివాసం: ఇంటి నెం. 1-61, చైతన్యపురి, హైదరాబాద్ - 500060. నా పేరు మీద ఉన్న నాట్కో ఫార్మా లిమిటెడ్ **(NATCO Pharma Ltd)** కు సంబంధించిన అసలు ఫిజికల్ షేర్ సర్టిఫికెట్లు పోయినవి. వాటి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:ఫోలియో నంబర్: 010596 షేర్ల సంఖ్య: 5000 కంపెనీ పేరు: నాట్కో ఫార్మా లిమిటెడ్ తేదీ 10/03/2026న హైదరాబాద్‌లోని **MGBS** (మహాత్మా గాంధీ బస్ స్టేషన్) వద్ద ఈ సర్టిఫికెట్లు పోయినవి. ఎవరికైనా ఇవి దొరికినట్లయితే,ఫోన్ నంబర్ 9866070541, 9618892185 లకు సమాచారం అందించగలరు.

**గమనిక:** సర్టిఫికెట్లు దొరికిన వారు మాకు అందజేసినట్లయితే తగిన పారితోషికం ఇవ్వబడును.

## కీరవాణి కుమారుడితో ప్రేమలో కావ్య కళ్యాణ్ రామ్..?



**హైదరాబాద్:** తెలుగు సినీ పరిశ్రమలో బాలనటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న కావ్య కళ్యాణ్ రామ్ తర్వాత హీరోయిన్‌గా మారి తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. చిన్నప్పుడే పలు సినిమాల్లో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్న ఆమె, పెద్దయ్యాక కూడా హీరోయిన్‌గా వరుస అవకాశాలు అందుకుంటోంది. ఆమె నటించిన మసూదా, బలగం, ఉస్తాద్ వంటి సినిమాలు మంచి గుర్తింపును తెచ్చిపెట్టాయి. ముఖ్యంగా బలగం సినిమా భారీ విజయాన్ని సాధించడంతో కావ్యకు మరింత ప్రజాదరణ పెరిగింది. ప్రస్తుతం కూడా ఆమె పలు కొత్త సినిమాలతో బిజీగా ఉంది. సినిమాలతో పాటు సామాజిక మాధ్యమాల్లో కూడా ఆమె చురుకుగా ఉంటూ తరచూ ఫోటోలు, వీడియోలు పంచుకుంటూ అభిమానులతో టచ్‌లో ఉంటుంది. ఆమె పోస్ట్ చేసే చిత్రాలు తరచూ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతుంటాయి. ఇదిలా ఉండగా ప్రస్తుతం కావ్య కళ్యాణ్ రామ్ పెళ్లి గురించి సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి పెద్ద కుమారుడు, గాయకుడు మరియు సంగీత దర్శకుడు కాల భైరవతో ఆమె ప్రేమలో ఉన్నారని వార్తలు వినిపిస్తున్నాయి. కాల భైరవ మొదట గాయకుడిగా తన ప్రయాణాన్ని ప్రారంభించి మంచి గుర్తింపు సంపాదించాడు. అనంతరం సంగీత దర్శకుడిగా కూడా పలు చిత్రాలకు సంగీతం అందిస్తూ తన ప్రతిభను చాటుకుంటున్నాడు. తన ప్రత్యేక శైలితో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ సినీ పరిశ్రమలో మంచి స్థానం సంపాదించుకున్నాడు. గత కొన్నేళ్లుగా కాల భైరవ మరియు కావ్య కళ్యాణ్ రామ్ మధ్య ఉన్న స్నేహం ప్రేమగా మారిందని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. వీరిద్దరూ చాలా కాలంగా ఒకరినొకరు ప్రేమిస్తున్నారని, ఇప్పటికే ఇరు కుటుంబాలు కూడా వారి సంబంధాన్ని అంగీకరించాయని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ ఏడాదిలోనే వీరి పెళ్లి జరిగే అవకాశం ఉందని కూడా సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇదిలా ఉండగా కీరవాణి కుటుంబంలో ఇటీవల మరో వివాహం కూడా జరిగింది. ఆయన చిన్న కుమారుడు సింహా కోడూరి ప్రముఖ నటుడు మురళీ మోహన్ మనవరాలిని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు పెద్ద కుమారుడు కాల భైరవ పెళ్లి కూడా జరగబోతుందన్న వార్తలు రావడంతో ఈ విషయం సామాజిక మాధ్యమాల్లో హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఇప్పటివరకు ఈ వార్తలపై కావ్య కళ్యాణ్ రామ్ లేదా కాల భైరవ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. దీంతో ఈ ప్రేమ, పెళ్లి వార్తలు నిజమా కాదా అన్నది తెలియాలంటే అధికారిక స్పష్టత వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

## నాగచైతన్య పెళ్లిలో మొదలైన 'డెకాయిట్' కథ



**హైదరాబాద్:** వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ టాలీవుడ్‌లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న హీరో అడివి శేష్ ఇప్పుడు మరో ఆసక్తికర చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆయన హీరోగా నటిస్తున్న కొత్త చిత్రం 'డెకాయిట్' ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా మృణాల్ ఠాకూర్ నటిస్తోంది. తాజాగా జరిగిన మీడియా సమావేశంలో ఈ సినిమా గురించి అడివి శేష్ పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఈ చిత్రంలో బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్రలో నటించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అడివి శేష్ తెలిపిన వివరాల ప్రకారం హీరో నాగ చైతన్య వివాహ వేడుకలో అనురాగ్ కశ్యప్‌ను కలిసినప్పుడు 'డెకాయిట్' కథను ఆయనకు వినిపించారట. కథలోని భావోద్వేగాలు, ఉత్కంఠభరిత అంశాలు నచ్చడంతో అనురాగ్ కశ్యప్ వెంటనే ఈ ప్రాజెక్ట్‌కు అంగీకరించారని చెప్పారు. దాదాపు నూట నలభై తొమ్మిది రోజుల పాటు ఈ చిత్రానికి చిత్రీకరణ నిర్వహించామని, విడిపోయిన ఇద్దరు ప్రేమికుల జీవితాల చుట్టూ తిరిగే ఉత్కంఠభరిత ప్రేమకథగా ఈ సినిమా రూపొందిందని శేష్ వివరించారు. ఈ చిత్రంలో 'హలో బ్రదర్' సినిమాలోని ప్రసిద్ధ గీతం 'కన్నెపిట్టరో కన్ను కొట్టరో'ను పునర్నిర్మించడం కూడా చర్చనీయాంశమైంది. దీనిపై సంగీత దర్శకుడు కోటి అసంతృప్తి వ్యక్తం చేయడంతో కొంత వివాదం ఏర్పడింది. ఈ విషయంపై నిర్మాత సుప్రియ యార్లగడ్డ స్పందిస్తూ ఆ పాట హక్కులు ఆదిత్య మ్యూజిక్ వద్ద ఉన్నాయని, వారి నుంచి అధికారిక అనుమతి తీసుకున్న తర్వాతే పునర్నిర్మాణం చేశామని తెలిపారు. అలాగే కోటి గారిని వ్యక్తిగతంగా కలిసి మాట్లాడామని, ప్రస్తుతం ఈ వివాదం సద్దుమణిగిందని చెప్పారు. ఈ పాటను సంగీత దర్శకుడు గ్యాని కొత్త శైలిలో అద్భుతంగా రూపొందించారని, అది సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని తెలిపారు. ఈ చిత్రంలో అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటతో పాటు అనురాగ్ కశ్యప్, ప్రకాశ్ రాజ్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. కాగా అడివి శేష్ చివరిసారిగా నటించిన 'హిట్: ది సెకండ్ కేసు' చిత్రం మంచి విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే.

## సచిన్ రిటైర్మెంట్ వెనుక అసలు కథ..



**ముంబై** భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ రిటైర్మెంట్‌కు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను బీసీసీఐ మాజీ చీఫ్ సెలెక్టర్ సందీప్ పాటిల్ వెల్లడించాడు. సచిన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకడానికి ఏడాది ముందే అతడిని జట్టు నుంచి తప్పించాలని సెలక్షన్ కమిటీ భావించిందని తెలిపాడు. ఈ విషయాన్ని నేరుగా సచిన్‌కు చెప్పినప్పుడు అతను తీవ్ర ఆశ్చర్యానికి గురయ్యాడని పేర్కొన్నాడు. సచిన్ టెండూల్కర్ 24 సంవత్సరాల పాటు అంతర్జాతీయ క్రికెట్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి 2013లో రిటైర్మెంట్ ప్రకటించాడు. అయితే 2012లో అతని ఫామ్ ఆశించినంతగా లేకపోవడంతో సెలక్షన్ కమిటీ ప్రత్యామ్నాయ ఆటగాళ్లపై దృష్టి పెట్టినట్లు సందీప్ పాటిల్ వివరించాడు. ఆ సమయంలో తాను సచిన్‌తో నేరుగా మాట్లాడినట్లు ఆయన తెలిపాడు. మీ భవిష్యత్ ప్రణాళికలు ఏమిటని అడిగినప్పుడు సచిన్ ఎందుకు అని ప్రశ్నించాడని గుర్తుచేసుకున్నాడు. సెలక్షన్ కమిటీ మీ స్థానంలో మరొకరిని చూడాలని ఆలోచిస్తున్నట్లు చెప్పగానే సచిన్ షాక్‌కు గురయ్యాడని వివరించాడు. కొద్దిసేపటి తర్వాత మళ్లీ ఫోన్ చేసి మీరు చెప్పింది నిజమేనా అని అడిగాడని, తాను అవునని స్పష్టం చేసినట్లు పాటిల్ చెప్పాడు. అయితే సెలక్టర్లకు ఒక ఆటగాడిని బలవంతంగా రిటైర్ చేయించే అధికారం ఉండదని ఆయన స్పష్టం చేశాడు. సెలక్టర్లు కేవలం జట్టులో నుంచి తప్పించగలరే తప్ప ఆటగాడి కెరీర్ ముగిసిందని చెప్పలేరని తెలిపాడు. సచిన్ కొనసాగాలనే ఆసక్తి చూపడంతో తాము కూడా అతనికి మద్దతుగా నిలిచామని పేర్కొన్నాడు. చివరకు రిటైర్మెంట్ నిర్ణయాన్ని సచిన్ స్వయంగా తీసుకుని సెలక్షన్ కమిటీకి తెలియజేశాడని చెప్పాడు. తన హయాంలో భారత జట్టులోకి అనేక ప్రతిభావంతులైన ఆటగాళ్లను తీసుకువచ్చామని పాటిల్ పేర్కొన్నాడు. జస్ప్రీత్ బుమ్రా, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అజింక్యా రహానే, మహమ్మద్ షమీ వంటి ఆటగాళ్లు అదే సమయంలో జట్టులోకి వచ్చినట్లు వివరించాడు. అయినప్పటికీ ప్రజలు ఆ విషయాలను గుర్తుంచుకోకుండా కేవలం సచిన్‌ను తప్పించామని మాత్రమే గుర్తు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. చివరకు సచిన్ టెండూల్కర్ 2013 నవంబర్‌లో ముంబైలోని వాంఖడే స్టేడియంలో వెస్టిండీస్‌తో జరిగిన తన చివరి టెస్ట్ మ్యాచ్ ఆడి అంతర్జాతీయ క్రికెట్‌కు ఘనంగా వీడ్కోలు పలికాడు. ఆ మ్యాచ్‌తో ప్రపంచ క్రికెట్‌లో ఒక గొప్ప యుగానికి ముగింపు పలికినట్లు అభిమానులు భావించారు.

## క్రికెట్‌లో ఫిక్సింగ్ కలకలం

### వెస్టిండీస్ ఆల్‌రౌండర్‌పై ఐసీసీ వేటు



**లండన్** అంతర్జాతీయ క్రికెట్‌లో మరోసారి ఫిక్సింగ్ వివాదం కలకలం రేపింది. వెస్టిండీస్‌కు చెందిన ఫాస్ట్ బౌలింగ్ ఆల్‌రౌండర్ జావాన్ సియర్లెస్‌పై అంతర్జాతీయ క్రికెట్ మండలి కఠిన చర్యలు తీసుకుంది. అవినీతి నిరోధక నియమావళి ఉల్లంఘన ఆరోపణల నేపథ్యంలో అతడిని అన్ని రకాల క్రికెట్ కార్యకలాపాల నుంచి తాత్కాలికంగా సస్పెండ్ చేసినట్లు ఐసీసీ ప్రకటించింది. జావాన్ సియర్లెస్‌తో పాటు టైటాన్స్ జట్టు యజమాని చిత్రరంజన్ రాథోడ్, జట్టు అధికారి గ్రిఫిత్‌లపై కూడా ఐసీసీ అభియోగాలు మోపింది. ముగ్గురినీ తక్షణమే సస్పెండ్ చేస్తూ విచారణ ప్రారంభించినట్లు వెల్లడించింది. ఈ ఘటనతో వెస్టిండీస్ క్రికెట్‌లో అవినీతి కుంభకోణం వెలుగులోకి రావడం సంచలనంగా మారింది. 2023□24లో జరిగిన బిమ్10 టోర్నమెంట్‌లో ఈ ముగ్గురూ ఫిక్సింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ టోర్నమెంట్ క్రికెట్ వెస్టిండీస్ అవినీతి నిరోధక నియమావళి పరిధిలోకి వస్తుంది. మ్యాచ్ ఫలితాలను ప్రభావితం చేయడం, అవినీతి చర్యలకు ఇతరులను ప్రోత్సహించడం, విచారణకు సహకరించకపోవడం వంటి పలు తీవ్రమైన ఆరోపణలను వీరిపై నమోదు చేశారు. ఈ కేసులో చిత్రరంజన్ రాథోడ్‌పై మూడు అభియోగాలు, జావాన్ సియర్లెస్‌పై నాలుగు అభియోగాలు, గ్రిఫిత్‌పై నాలుగు అభియోగాలు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. అదనంగా గ్రిఫిత్‌పై అంతర్జాతీయ క్రికెట్ మండలి అవినీతి నిరోధక నియమావళి కింద మరో అభియోగం కూడా ఉంది. అంతర్జాతీయ మ్యాచ్‌లకు సంబంధించిన విచారణలో సాక్ష్యాలను తారుమారు చేసి విచారణకు అడ్డుపడినట్లు ఆరోపించారు. ఈ అభియోగాలపై స్పందించేందుకు సంబంధిత వ్యక్తులకు 14 రోజుల గడువు ఇచ్చినట్లు ఐసీసీ తెలిపింది. ఆ గడువు ముగిసిన తర్వాత విచారణను ముందుకు తీసుకెళ్లి తుది నిర్ణయం ప్రకటించనున్నట్లు వెల్లడించింది. జావాన్ సియర్లెస్ గతంలో వెస్టిండీస్ అండర్ 19 జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. కరేబియన్ ప్రీమియర్ లీగ్‌లో కూడా ఆడాడు. 2018లో జరిగిన ఐపీఎల్ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. తాజా ఫిక్సింగ్ ఆరోపణలతో అతని క్రికెట్ కెరీర్‌పై అనిశ్చితి నెలకొంది. క్రికెట్‌లో అవినీతి నిర్మూలనకు ఐసీసీ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ఈ ఘటన మరోసారి క్రికెట్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారింది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com